తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్

94949 23460



https://epaper.tharangalu.in

RNI. TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
20 ఏప్రిల్ 2026
సంపుటి 03
సంచిక 192
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh

Epaper: www.tharangalu.in.com


# ఉద్యమకారులంతా ఒక్కతాటిపైకి రావాలి


- బూర్జువా పార్టీలను వదిలి జాగృతిలో చేరండి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- తెలంగాణ జాగృతిలో చేరిన బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు



హైదరాబాద్ , ఏప్రిల్ 19తరంగాలు,ప్రతినిధి ప్రజలకు సేవ చేసేందుకు అడ్డంకిగా ఉన్న బూర్జువా పార్టీలను వదిలేసి కొత్త రాజకీయ శక్తిగా రాబోతున్న జాగృతిలో చేరాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. బోథ్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు రాథోడ్ బాపూరావు ఆదివారం తన అనుచరులతో కలిసి తెలంగాణ జాగృతిలో చేరారు. కల్వకుంట్ల కవిత ఆయనకు కండువా కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పని చేసిన నాయకులంతా ఇప్పుడు తెలంగాణ అభివృద్ధి కోసం ఒక్కతాటిపైకి రావాలని

➤ మిగతా 2వ పేజిలో..

# బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు.. 18 మంది మృతి



**ఆరుగురికి గాయాలు**

విరుధునగర్, ఏప్రిల్ 19 తరంగాలు,ప్రతినిధి : తమిళనాడులోని విరుధునగర్ జిల్లా కట్టనర్‌పట్టి గ్రామంలో ఆదివారం ఓ బాణసంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించి 18 మంది మరణించగా, ఆరుగురు గాయపడ్డారు. ఫ్యాక్టరీ లోపల ఫ్యాన్సీ టపాసులకు గొలుసులు అతికించడంలో 30 మంది కార్మికులు నిమగ్నమై ఉన్న సమయంలో ఈ పేలుడు సంభవించినట్లు తెలిసింది. పేలుడు ధాటికి భవనంలో కొంత భాగం కూలిపోయింది. గోవిందపల్లూరుకు చెందిన ముత్తు మాణిక్కం అనే వ్యక్తి ఈ ఫ్యాక్టరీ నిర్వహిస్తున్నట్లు తెలిసింది. పేలుడుతో ఆ ప్రాంతంలో భయాందోళన నెలకొన్నది.సహాయక చర్యల కోసం అత్యవసర బృందాలు ఘటనా స్థలికి చేరుకున్నాయి. క్షతగాత్రులను వెంటనే విరుధునగర్‌లోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కాగా పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.

# అటు ముఖ్యమంత్రి... ఇటు మాజీ ముఖ్యమంత్రి



- ఉమ్మడి జిల్లాలో రాజుకున్న రాజకీయవేడి
- జగిత్యాలలో బీఆర్ఎస్ బహిరంగ సభ.. కేసీఆర్ రాక
- నస్తుర్‌పల్లి సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- పోటాపోటీగా కాంగ్రెస్, బీఆర్ఎస్ సభలు
- ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రజలు

కరీంనగర్‌ఏప్రిల్19 తరంగాలు,ప్రతినిధి ఉత్తర తెలంగాణ రాజకీయ కేంద్రమైన ఉమ్మడి జిల్లాలో మండే ఎండలను మించిన రాజకీయ వేడి రగిలింది. తమ రాజకీయాలకు మరోసారి ఈ జిల్లాను వేదికగా చేసుకొని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వ్యూహ, ప్రతివ్యూహాలను అమలు చేస్తున్నాయి. మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరుతున్న సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహించి పూర్వవైభవాన్ని తిరిగి పొందాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సోమవారం జగిత్యాలలో పర్యటించనున్నారు. బీఆర్ఎస్ రాజకీయాలకు చెక్‌పెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించి కాటారం మండలంలో బహిరంగ సభలో పాల్గొననున్నారు. అటు ముఖ్యమంత్రి, ఇటు మాజీ ముఖ్యమంత్రి ఎత్తుకుపైఎత్తులు వేస్తూ స్వయంగా ప్రత్యేక కార్యాచరణతో ఉమ్మడి జిల్లా కేంద్రంగా పావులను కదుపుతుండడంతో రాజకీయాలు ఎండలను మించి వేడెక్కిపోయాయి. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో, ఆ తర్వాత తెలంగాణ ఉద్యమ కాలంలో, టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర




రాజకీయాల్లో పలు కీలక సందర్భాల్లో కరీంనగర్ వేదికగా మారింది. ప్రస్తుత రాజకీయాలతో రసవత్తరంగా మారి రాష్ట్రవ్యాప్తంగా పతాకచర్చలకు ఎక్కింది.

**బీఆర్ఎస్‌లో జోష్ తెచ్చేందుకు..**

ఒకప్పుడు ఈ జిల్లాలో వెలుగువెలిగిన బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఐదు స్థానాలకు పరిమితమైపోయింది. అందులో ఒకరు కాంగ్రెస్‌లో

➤ మిగతా 2వ పేజిలో..



# ఆ టైమ్ వచ్చింది..

**ఇరాన్‌కు ట్రంప్ మరో హెచ్చరిక**

హైదరాబాద్, ఏప్రిల్19తరంగాలు,ప్రతినిధి ఇరాన్‌తో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం త్వరలో ముగియనున్న నేపథ్యంలో యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో హెచ్చరిక చేశారు. ఇప్పటివరకూ తాము మంచితనంతో వ్యవహరించామని చెప్పుకొచ్చారు. ఇక తాము ప్రతిపాదించిన ఒప్పందానికి ఇరాన్ అంగీకరించాలని స్పష్టం చేశారు. లేకపోతే పరిస్థితి మరోలా ఉంటుందని హెచ్చరించారు. పాకిస్థాన్ వేదికగా రేపు ఇరాన్, అమెరికా ప్రతినిధులు మరోసారి సమావేశం కానున్న నేపథ్యంలో ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ఈ హెచ్చరికలు చేశారు. 'ఇరాన్ నిన్న హోర్ముజ్‌లో కాల్పులకు దిగింది. ఇది కాల్పుల విరమణ ఒప్పందానికి పూర్తి విరుద్ధం. వాళ్లు ఫ్రెంచ్ నౌక వైపు, మరో బ్రిటన్ నౌక వైపు గురిపెట్టారు. ఇది పద్ధతిగా లేదు' అని ట్రంప్ అన్నారు. ఈ పరిస్థితుల్లో తమ ప్రతినిధులు ఇరాన్ బృందంతో ఇస్లామాబాద్‌లో రేపు చర్చలు జరుపుతారని తెలిపారు.హోర్ముజ్‌ను మూసివేస్తున్నట్టు ఇరాన్ ప్రకటించడం

➤ మిగతా 2వ పేజిలో..

# సీఎం రేవంత్ రెడ్డికి అల్పాహార విందు.. క్లారిటీ ఇచ్చిన కేంద్ర మంత్రి..



అమరావతి ఏప్రిల్19 తరంగాలు,ప్రతినిది: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అల్పాహార విందు ఇచ్చిన సంగతి తెలిసిందే. శనివారం ఉదయం ఢిల్లీలో కేంద్ర మంత్రి కుమారస్వామి, సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు ఎంపీలకు ఆయన విందు ఇచ్చారు. ఇది కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును వ్యతిరేకించిన రేవంత్‌కి విందు ఇవ్వడంపై విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ స్పందించారు.ఢిల్లీలో జరిగిన ఈ విందు కార్యక్రమం రాజకీయపరంగా కాకుండా పరిపాలనా అవసరాల దృష్ట్యా జరిగిందని తెలిపారు. తెలంగాణకు తమ శాఖ నుంచి 2,500 ఎలక్ట్రిక్ బస్సుల మంజూరు కోసం ఇప్పటికే ఆమోదం తెలిపామని చెప్పారు. ఈ బస్సులను త్వరగా విడుదల చేయాలని ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి వినతిపత్రం అందించేందుకు వచ్చారన్నారు. ఈ మేరకు తమ నివాసంలో

➤ మిగతా 2వ పేజిలో..

# వైఫల్యం మీదే.. దిగిపోండి





- ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగంపై విపక్షాల ఆగ్రహం
- ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 తరంగాలు,ప్రతినిది చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే రాజ్యాంగ(131వ సవరణ) బిల్లు లోక్‌సభలో వీగిపోయిన దరిమిలా ప్రధాని నరేంద్ర మోదీ జాతినుద్దేశించి చేసిన ప్రసంగం కొత్త రాజకీయ వివాదానికి దారి తీసింది. అధికారిక జాతీయ ప్రసంగాన్ని ప్రధాని మోదీ పక్షపాత రాజకీయ ప్రసారంగా మార్చివేశారని పలువురు విపక్ష నేతలు ఆరోపించారు. తామేమీ తప్పులు చేయలేదని.. బీజేపీ ప్రభుత్వమే తప్పులు చేసిందన్నారు. ప్రజల ఆకాంక్షలకు ప్రాతినిధ్యం వహించని ఆ పార్టీ అధికారంలోంచి దిగిపోవాలని వారు డిమాండ్ చేశారు. గత 12 ఏండ్లుగా చెప్పుకోదగ్గదేమీ సాధించలేక, నిరాశ నిస్పృహలకు లోనైన మోదీ జాతిని ఉద్దేశించి చేసే అధికారిక ప్రసంగాన్ని బురద జల్లుడు, పచ్చి అబద్ధాలతో నిండిన రాజకీయ ప్రసంగంగా మార్చారని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే విమర్శించారు.తృణమూల్ అధినాయకురాలు, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ స్పందిస్తూ.. ప్రతిపాదిత నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియ, మహిళా రిజర్వేషన్లపై ప్రధాని

➤ మిగతా 2వ పేజిలో..

# అటు ముఖ్యమంత్రి... ఇటు మాజీ ముఖ్యమంత్రి

➢ మొదటి పేజీ తరువాయి

చేరడంతో జగిత్యాలలో రాజుకున్న విబేధాలు జీవన్‌రెడ్డిని రాజీనామాకు పురికొల్పి ఆయన బీఆర్‌ఎస్‌లో చేరేందుకు దారితీశాయి. కాంగ్రెస్ అధికారం చేపట్టిన రెండున్నర సంవత్సరాలలో జరిగిన గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అనుకున్న విజయాలను సాధించలేక చతికిలపడిపోయింది. జీవన్‌రెడ్డి చేరిక సందర్భాన్ని వినియోగించుకొని ఉమ్మడి జిల్లా రాజకీయాలతోపాటు రాష్ట్ర రాజకీయాల్లో ఒక సంచలనం సృష్టించాలని బీఆర్‌ఎస్ భావిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పొందిన తర్వాత కేసీఆర్ ప్రజలకు దూరంగా ఉడడంతో బీఆర్‌ఎస్ పెద్దగా ఫలితాలు సాధించలేక పోయిందని, ఆయన మళ్లీ ప్రజల్లోకి వస్తే బీఆర్‌ఎస్ తిరిగి ఉపిరి పోసుకునే అవకాశముంటుందని ఆ పార్టీ నేతలే పలు సందర్భాల్లో బహిరంగంగానే వాఖ్యానించారు. ఆ ఆలోచనలకు అనుగుణంగానే కేసీఆర్ మరోసారి ప్రజల్లోకి రావాలని నిర్ణయించుకున్నారని తెలిసింది. సమయం కోసం వేచిచూస్తున్న ఆయన జీవన్‌రెడ్డి పార్టీలో చేరడాన్ని సరైన సమయంగా భావించి జగిత్యాలలో ప్రజా ఆశీర్వాద సభ పేరిట బహిరంగ సభను నిర్వహించాలని స్వయంగా కార్యాచరణను రూపొందించి కేటీఆర్, హరీష్‌రావులతో ఆచరణలో పెట్టిస్తున్నారని తెలిసింది. తొలుత సింహగర్జన సభలాగా భారీ జనసమీకరణతో సభను నిర్వహించాలని ఆ పార్టీ నాయకత్వం భావించినా చివరకు జగిత్యాల జిల్లాకు పరిమితం చేసి జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గాలలోని ప్రజలను వేములవాడ, చొప్పదండి నియోజకవర్గాల్లో ఉన్న జగిత్యాల జిల్లాకు చెందిన మండలాల ప్రజలను జగిత్యాల సభకు హాజరయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. అయిదు నియోజకవర్గాలకు చెందిన ఓటర్లు ఈ సభకు పెద్ద ఎత్తున హాజరయ్యేలా చూసి ఆయా నియోజకవర్గాల్లో బీఆర్‌ఎస్ రాజకీయాల్లో ఒక ఊపును తీసుకురావాలని భావిస్తున్నారని సమాచారం. ఈ నియోజకవర్గాల పరిధిలో కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గం ఇప్పటికే బీఆర్‌ఎస్ ప్రాతినిధ్యంలో ఉండగా జగిత్యాల గెలిచి పార్టీ చేజారి పోయింది. జీవన్‌రెడ్డి చేరికతో జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల, చొప్పదండి, వేములవాడ నియోజకవర్గాల్లో పరిస్థితి మెరుగుపరుచుకోవచ్చని, ఆయన ద్వారా రెడ్డీ సామాజికవర్గాన్ని కూడా ఆకర్షించవచ్చని బీఆర్‌ఎస్ భావిస్తోంది. ఆయన చేరికకు అత్యంత ప్రాధాన్యమిస్తూ స్వయంగా కేసీఆర్ ఆయనను ఆహ్వానించడానికి బహిరంగ సభలో పాల్గొంటున్నారు. జీవన్‌రెడ్డిని బీఆర్‌ఎస్ సెక్రెటరీ జనరల్‌గా ప్రకటించి సముచిత ప్రాధాన్యంతో రాష్ట్రస్థాయిలో ఆయన సేవలను వినియోగించుకోవాలని ఆపార్టీ అధిష్ఠానం భావిస్తోంది. ఉమ్మడి జిల్లా రాజకీయాలను తిరిగి తమ ఆధీనంలోకి తెచ్చుకోవాలని బీఆర్‌ఎస్ అధినేత వ్యూహాత్మకంగా ఈ సందర్భాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారని విశ్లేషకులు అంటున్నారు.

### కాళేశ్వరం వైపు.. కాంగ్రెస్ చూపు..

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జగిత్యాల సభ ద్వారా మళ్లీ ప్రజల్లోకి రావాలని నిర్ణయించుకున్న ముహూర్తానికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉమ్మడి జిల్లాలో బహిరంగ సభలో పాల్గొననుండడం రాజకీయంగా ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. బీఆర్‌ఎస్ పాలకుల అవినీతి కారణంగానే లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీకి గండిపడి నిరుపయోగంగా మారిందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇప్పుడు దాని మరమ్మతులు, ఇతర చర్యలపై దృష్టి సారించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీని సందర్శించి కాటారం మండలంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొనన్నారు. ఈ బహిరంగ సభలో రెండో విడత రైతుభరోసా సహాయాన్ని ముఖ్యమంత్రి విడుదల చేస్తారని, 45,11,947 మంది రైతుల ఖాతాల్లో 2,063 కోట్లు సోమవారం జమకానున్నాయని కాంగ్రెస్ పార్టీ చెబుతున్నది. బహిరంగ సభలో ప్రధాన ఎజెండా అంశం రైతు భరోసా అని కాంగ్రెస్ నేతలు చెబుతున్నా జగిత్యాల సభ ద్వారా బీఆర్‌ఎస్ లబ్ధి పొందాలనే ఆలోచనకు గండి కొట్టడమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. బీఆర్‌ఎస్‌లో చేరుతున్న జీవన్‌రెడ్డిని కేంద్రంగా చేసుకొని కేసీఆర్ కాంగ్రెస్ శ్రేణులను ఆకర్షించే ప్రయత్నం చేస్తారని, ఆయన ఆలోచనలు ఫలించకుండా చేయడానికి రేవంత్‌రెడ్డి కాళేశ్వరం సందర్శన, ఆ తర్వాత బహిరంగ సభ నిర్వహిస్తున్నారని భావిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని మరోసారి ఎండగట్టి బీఆర్‌ఎస్‌ను, ఆ పార్టీ అగ్రనేతలను దోషులుగా ప్రజల ముందు నిలపడానికి ఈ బహిరంగ సభను ముఖ్యమంత్రి ఉపయోగించుకునే అవకాశం ఉంది. జీవన్‌రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిన అవకాశాలు, ఇచ్చిన ప్రాధాన్యాన్ని ప్రజల ముందుంచి ఆయన పార్టీ మారిన తీరును ఎండగట్టడానికి, జగిత్యాల సభ ద్వారా రాజకీయ లబ్దిపొందాలనే ఆలోచనకు బ్రేక్ వేయడానికే ఆయన ఈ రాజకీయ ఎత్తుగడను వేశారని ఉమ్మడి జిల్లా ప్రజలు అనుకుంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణ కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, రైతుల సంక్షేమ కోసం చేపడుతున్న కార్యక్రమాలు ఇతర అంశాలను ప్రజల ముందుంచి కాంగ్రెస్ గ్రాఫ్‌ను మరింత పెంచేందుకు ముఖ్యమంత్రి ఈ సభను వేదికగా చేసుకోనున్నారని అనుకుంటున్నారు. జగిత్యాల సభకు ధీటుగా మంథని, భూపాలపల్లి నియోజకవర్గాలోని మండలాల నుంచి ఈ సభకు జనాన్ని తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి ల్లా కేంద్రంగా ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి రెండు వేర్వేరు బహిరంగ సభలను నిర్వహించడం ద్వారా ఏ పార్టీకి ప్రయోజనం చేకూరుతుందో, ఎవరిది పై చేయి అవుతుందోనని రాజకీయవర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

## ఆ టైమ్ వచ్చింది.. ఇరాన్‌కు ట్రంప్ మరో హెచ్చరిక

➢ మొదటి పేజీ తరువాయి

విడ్డూరంగా ఉందని కూడా ట్రంప్ అన్నారు. తాము అంతకుముందే హోర్ముజ్ దిగ్బంధించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇరాన్ తనకు తెలియకుండానే అమెరికాకు మేలు కలిగేలా చేస్తోందని అన్నారు. హోర్ముజ్ మూసివేత కారణంగా రోజుకు 500 మిలియన్ డాలర్లను ఇరాన్ నష్టపోతోందని అన్నారు. నౌకలన్నీ ప్రస్తుతం టెక్సాస్, లూసియానా, అలాస్కా వైపు చమురు కోసం వస్తున్నాయని చెప్పారు. ఇందుకు ఇరాన్ సైన్యాన్ని అభినందించాల్సిందేనని ఎద్దేవా చేశారు. తమకు తిరుగేలేదన్నట్టు వారు బిల్డప్ ఇస్తుంటారని వ్యాఖ్యానించారు. ఇరాన్‌కు తాము సముచిత డీల్‌ను ప్రతిపాదించామని కూడా ట్రంప్ చెప్పారు. 'వాళ్లు ఈ డీల్‌కు ఒప్పుకుంటారనే అనుకుంటున్నా. ఒక వేళ వాళ్లు డీల్‌కు అంగీకరించకపోతే మేము ఇరాన్‌లోని ప్రతి విద్యుత్ ప్లాంట్, ప్రతి వంతెనపై బాంబులు కురిపిస్తాము. నేను పని ముగించాల్సి వస్తే నాకు దక్కిన గౌరవంగా భావిస్తాను. అసలు ఈ పనిని గత అమెరికా అధ్యక్షులు ఎప్పుడో చేసుండాల్సింది. ఇరాన్‌కు చెక్ పెట్టాల్సిన టైమ్ వచ్చింది' అంటూ సోషల్ మీడియాలో సుదీర్ఘ పోస్టు పెట్టారు.

## సీఎం రేవంత్ రెడ్డికి అల్పాహార విందు.. క్లారిటే ఇచ్చిన కేంద్ర మంత్రి..

➢ మొదటి పేజీ తరువాయి

జరిగిన అల్పాహార విందుకు హాజరయ్యారని స్పష్టం చేశారు. ఈ అంశాన్ని సోషల్ మీడియాలో కావాలనే ట్రోలింగ్ చేస్తున్నారని కేంద్ర మంత్రి ఆక్షేపించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి భూపతిరాజు మాట్లాడుతూ.. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్ల అమలుకు సంబంధించి ప్రతిపాదించిన ఈ బిల్లును వ్యతిరేకించడం ద్వారా ఇండి కూటమి చారిత్రక తప్పు చేసిందన్నారు. 2023లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు ఆమోదించిందని గుర్తుచేశారు. ఈ రిజర్వేషన్లను త్వరితగతిన అమలు చేయడానికి సవరణలు తీసుకొస్తే ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని విమర్శించారు. పార్లమెంట్‌లో మహిళల హక్కులకు విరుద్ధంగా వ్యవహరించారని ఆగ్రహించారు కేంద్ర మంత్రి. జనగణన ఆలస్యమవుతున్న నేపథ్యంలో 2029 నాటికి మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని, నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ ద్వారా ఎవరికీ అన్యాయం జరగకుండా బిల్లు రూపొందించారన్నారు. అయినా ప్రతిపక్షాలు దాన్ని వ్యతిరేకించాయని ధ్వజమెత్తారు. అలాగే, ప్రతిపక్ష నాయకత్వంపైనా భూపతిరాజు విమర్శలు గుప్పించారు. సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, కనిమొళి, డింపుల్ యాదవ్ వంటి నాయకులు చట్టసభల్లో ఉండొచ్చని, కానీ సాధారణ మహిళలకు అవకాశాలు ఇవ్వడంలో విపక్షాలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. విపక్ష కూటమి పార్టీల కుటుంబసభ్యులు మాత్రమే రాజకీయాల్లో ఉండాలా? అని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. మహిళల హక్కులను విస్మరించిన ఈ వైఖరిని దేశ ప్రజలు గమనించారని చెప్పుకొచ్చారు. రానున్న రోజుల్లో ఎన్డీయే ఆధ్వర్యంలో మహిళా రిజర్వేషన్ల అమలు చేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ అంశంపై ప్రతిపక్షాల వైఖరిని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్తామని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు.

## వైఫల్యం మీదే.. దిగిపోండి

ప్రజలను తప్పుదోప పట్టించారని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లును లోక్‌సభలో ఆమోదింపచేయడంలో విఫలమైన కారణంగా ఎన్డీయే ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు ప్రాతినిధ్యం వహించలేదనే విషయం స్పష్టమైందని సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. అందువల్ల కేంద్రంలో అధికారంలో కొనసాగే హక్కు ఆ కూటమికి లేదన్నారు. ప్రధాని తన ప్రసంగం ద్వారా అసెంబ్లీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని సీపీఐ ఎంపీ పీ సంతోష్ కుమార్ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు ఆదివారం లేఖ రాశారు. దీనిపై ఈసీఐ వెంటనే జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు. దూరదర్శన్, సంసద్ టీవీ వంటి ప్రజా వేదికలపై ఆ ప్రసంగాన్ని ప్రసారం చేయడం ప్రభుత్వ వనరుల దుర్వినియోగానికి పాల్పడడమేనని ఆయన ఆరోపించారు.

## 'ప్రజా ఆశీర్వాద సభ'కు సర్వం సిద్ధం

- **నేడు జగిత్యాలకు కేసీఆర్ రాక**
- **జన సమీకరణలో బీఆర్‌ఎస్ నాయకుల తలమునకలు**
- **గులాబీమయమైన జగిత్యాల**
- **కారెక్కనున్న మాజీ మంత్రి జీవన్‌రెడ్డి**

జగిత్యాల, ఏప్రిల్ 19 జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించనున్న బీఆర్‌ఎస్ బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లా నలుమూలల నుంచి జనాలను సమీకరించే పనిలో నాయకులు తలమునకలయ్యారు. బహిరంగ సభకు సుమారు లక్ష మంది వస్తారని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి జనాలను సభకు తరలించేందుకు వాహన సౌకర్యం కూడా కల్పించారు. సోమవారం సాయంత్రం 4.30 గంటలలోపు సభా ప్రాంగణానికి చేరుకునేలా నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. టీఆర్‌ఎస్ ఏర్పడి 25ఏళ్లు పూర్తయి 26వ ఏట అడుగుపెడుతున్న నేపథ్యంలో నిర్వహిస్తున్న బహిరంగ సభ పార్టీకి ప్రతిష్టాత్మకంగా మారింది. ఈ సభను జగిత్యాలలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి బీఆర్‌ఎస్‌లో చేరనున్న సందర్భంగా నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది.

గులాబీమయమైన జగిత్యాల

జిల్లా కేంద్రంలోని వివేకానంద స్టేడియంలో బహిరంగ సభ ఉండడంతో జగిత్యాల గులాబీమయమైంది. పార్టీ అధినేత కేసీఆర్, ఇతర నాయకుల కటౌట్లు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, గులాబీ తోరణాలతో కళకళలాడుతోంది. పెద్ద వేదిక.. కళాకారుల ఆటా పాట కోసం ప్రత్యేకంగా మరో వేదిక ఏర్పాటు చేశారు. పలు ప్రాంతాల నుంచి వచ్చే వాహనాల కోసం పార్కింగ్ స్థలం కేటాయించారు. వీఐపీ వాహనాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వీఐపీలు, మీడియా సిబ్బందికి వీలుగా సభా వేదిక ముందు భాగం గ్యాలరీలు ఏర్పరిచారు.

గంటకుపైగా ప్రసంగించనున్న కేసీఆర్..

హైదరాబాద్ నుంచి హెలిక్యాప్టర్‌లో బయలుదేరనున్న బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ జగిత్యాల కలెక్టరేట్ సమీపంలోని హెలిప్యాడ్ వద్ద దిగుతారు. నేరుగా దరూర్ క్యాంపులో గల బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయానికి వెళ్లి కొద్దిసేపు విశ్రాంతి తీసుకుంటారు. సాయంత్రం 5.30 గంటల సమయంలో సభా వేదికపైకి చేరుకుంటారు. వేదికపై ఆయన సుమారు గంటకు పైగా ప్రసంగించే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం.

## ఉద్యమకారులంతా ఒక్కతాటిపైకి రావాలి

➢ మొదటి పేజీ తరువాయి

పిలుపునిచ్చారు. 2007లో కుటుంబంతో సహా తాను బోథ్ కు వెళ్లి అక్కడి ఆదివాసీలు, గిరిజనుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించానని గుర్తు చేసుకున్నారు. వాన పడితే ఆదివాసీ గూడాలు, మన్నెం జ్వర పీడితులతో నిండి ఉండేదని.. ఆ పరిస్థితి నుంచి మార్పు రావాలనే తెలంగాణ సాధించుకోవాలని అందరం ఐక్యంగా ఉద్యమించామని గుర్తు చేశారు. ఏ స్పిరిట్ తో రాష్ట్ర సాధన కోసం ఉద్యమించామో ఇప్పుడు రాష్ట్ర పునర్నిర్మాణం కోసం అదే స్ఫూర్తితో పని చేయాల్సి ఉందన్నారు. బాపూరావు తెలంగాణ జాగృతి నుంచే బీఆర్‌ఎస్ లో చేరి రెండు సార్లు ఎమ్మెల్యే అయ్యారని.. ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేయబోయే పార్టీలో చేరుతున్నారని అన్నారు. కొత్త పార్టీలో చేరడానికి అన్ని జిల్లాల నుంచి నాయకులు ముందుకు వస్తున్నారని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులు జాగృతి పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొత్త పార్టీకి ఆదరణ ఉంటుందన్నారు. సిరిసిల్ల జిల్లా నుంచి బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సహా పలువురు నాయకులు ఈరోజు జాగృతిలో చేరారని అన్నారు.

తెలంగాణ రాష్ట్రానికి కవిత ముఖ్యమంత్రి కావాలని మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు అన్నారు. కవిత ఇచ్చిన ధైర్యంతోనే ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి రెండుసార్లు ఎమ్మెల్యే అయ్యానని తెలిపారు. పార్టీలోకి మధ్యలో వచ్చిన వాళ్లు మంత్రులు అయ్యారని, తనకు మూడోసారి ఎమ్మెల్యే టికెట్ కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ లో చేరినా తనకు తగిన ప్రాధాన్యత దక్కలేదన్నారు. కవిత కొత్త పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత ఇచ్చోడలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి తన అనుచరులు, కార్యకర్తలను పార్టీలో చేర్పిస్తానని అన్నారు.

### జనగణనలో ఆదివాసీల మతం కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలి

జనగణనలో ఆదావాసీల మతం కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ఆదివాసీ కానిస్ట్యూషనల్ రైట్స్ అండ్ కల్చరల్ ప్రొటెక్షన్ జేఏసీ జాతీయ అధ్యక్షుడు, ఖమ్మం జెడ్పీ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు జాగృతి కార్యాలయంలో కవితతో భేటీ అయ్యారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలతో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను చందా లింగయ్య దొర ఈ సందర్భంగా వివరించారు. కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పెసా చట్టానికి తూట్లు పొడుస్తూ ఆదివాసీల హక్కులను హరిస్తోందని అన్నారు. రాజ్యాంగంలోని 5, 6 షెడ్యూళ్లలో ఆదివాసీలకు ఉన్న రక్షణలను తొలగిస్తోందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో 3 లక్షల మంది ఆదివాసీలను అడవి నుంచి దూరం చేస్తున్నారని, తిరిగి వారికి అడవిలో అన్ని సౌకర్యాలతో కూడిన పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణనలో మతం కేటగిరిలో ఆదివాసీ అనే కాలమ్ పెట్టలేదని, తో ఆదివాసీలు తామ మతాన్ని సగర్వంగా చెప్పుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఇది దేశ మూలవాసులైన ఆదివాసీల సంస్కృతిని అవమానించడమేనని మండిపడ్డారు. ఆదివాసీలు తమ మతం చెప్పుకునేలా జనగణనలో ప్రత్యేక కాలమ్ పెట్టాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల భాష "కోయతూర్" ను భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్ చేర్చాలని డిమాండ్ చేశారు. దేశంలోని 12 కోట్ల మంది ఆదివాసీలు నిజమైన భారత దేశ సంస్కృతికి ప్రతినిధులని వారి గౌరవాన్ని కాపాడేలా తాము ఏర్పాటు చేయబోయే రాజకీయ పార్టీ ఉంటుందని ప్రకటించారు. సమావేశంలో ఆదివాసీ జేఏసీ ముఖ్య నాయకులు పాదూరి శ్రీనివాస్, పాయం సత్యనారాయణ, మాడవి నర్సింగరావు, వట్టం నారాయణ దొర, రమణాల లక్ష్మయ్య, వజ్జ నర్సింహరావు, కబ్బాక శ్రావణ్ కుమార్, కుర్సంగ వేణు, వరియ శ్రీనివాస్, షడమాకి సంజీవ్, ఆత్రం పైకాజీ, పోదెం భార్గవ, తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్, ఆదివాసీ జాగృతి అధ్యక్షుడు లోకిని రాజు తదితరులు పాల్గొన్నారు.

## మార్కుల రికార్డులు!

గత ఏడాది టెన్త్‌లో ఏకంగా 600
ఈ ఏడాది ఇంటర్ ఫస్టియర్‌లో 469
భాషా సబ్జెక్టుల్లోనూ వంద శాతం
విద్యార్థుల్లో పెరుగుతున్న పఠనాసక్తి
మారిన విద్యావిధానమే కారణం
పరీక్షల వేళ క్షణం తీరిక లేని వైనం
మానసిక స్థితీ ముఖ్యమే: నిపుణులు
కొత్తగా కొట్టాల్సిందేం లేదు...

అమరావతి ఏప్రిల్ 19: ఒకప్పుడు పదో తరగతి పరీక్షల్లో పాసైతే చాలు అనుకునేవారు. ఆ తర్వాత ఫస్ట్ క్లాస్ వస్తే గొప్పగా భావించేవారు. రానురాను మార్కులు 90శాతం... 95శాతం వరకూ చేరాయి. ఇక ఇప్పుడు దాదాపుగా నూరు శాతం మార్కులు సాధించే స్థాయికి పిల్లలు చేరుకున్నారు. రాష్ట్రంలో ఇటీవల కాలంలో మారిన విద్యా విధానమే దీనికి దోహద పడుతోందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఉదాహరణకు గతంలో ఒక పాఠశాలలో టాపర్‌కు 500 మార్కులు దాటితే ఆ తర్వాత సంవత్సరం విద్యార్థులకు దానిని మించి మార్కులు రావాలనే టార్గెట్ టీచర్లు పెట్టేవారు. అలా ఏటా విద్యార్థులకు కొత్త టార్గెట్ ఉండేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. ఎక్కువ మంది విద్యార్థులు ఆ విధంగా లక్ష్యాలు పెట్టుకుని సాధించాలని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. 90శాతం మార్కులు వచ్చిన వారు.. మరిన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇక ఫస్ట్ క్లాస్ సాధించిన వారిలో 70-80శాతం మార్కులకు మించి సాధించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు. పాస్ మార్కులు సాధించే విద్యార్థులు మరిన్ని మార్కులు కైవసం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. దీంతో పాఠశాల, ఇంటర్మీడియట్ స్థాయిలో విద్యార్థులకు మార్కుల వరద పారుతోంది.

### పదో తరగతిలో 600

పదో తరగతి పరీక్షలు 600 మార్కులకు జరుగుతాయి. 590 మార్కులు దాటి అనేక మంది విద్యార్థులకు మార్కులు వచ్చేవి. కాగా గతేడాది పశ్చిమగోదావరి జిల్లా విద్యార్థినికి ఏకంగా 600 మార్కులు వచ్చాయి. 590 మార్కులు దాటిన విద్యార్థులు అనేకమంది ఉన్నారు. ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీలో ఫస్టియర్ విద్యార్థికి 470కు గాను 469 వచ్చాయి. అనేక మందికి 465 దాటాయి. స్టేట్ టాపర్‌కు మొత్తం మార్కుల్లో కేవలం ఒక్కటే తగ్గింది. వచ్చే ఏడాది ఫస్టియర్ చదివే విద్యార్థులకు 470 మార్కులు సాధించేందుకు కృషి చేస్తున్నారు. ఇక సెకెండియర్ ఎంపీసీ టాపర్‌కు 994 వచ్చాయి. నూరుశాతం మార్కులకు ఆరే తగ్గాయి. బైపీసీలో మాత్రం ఫస్టియర్ 453 వద్ద ఆగింది. వీరు కూడా నూరుశాతం మార్కులకు కృషి చేస్తున్నారు.

### ఒత్తిడి ప్రభావం?

నూటికి 99, 100శాతం మార్కులు సాధించడం అంటే పాఠ్యపుస్తకాలను దాదాపుగా క్షుణ్ణంగా చదివినట్లుగానే భావించాలి. ఆవిధంగా కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యార్థులను మార్కుల యంత్రాలుగా మార్చేస్తున్నాయి. కొన్ని కార్పొరేట్ విద్యా సంస్థలైతే ఉదయం 6గంటల నుంచి రాత్రి 11గంటల వరకు విద్యార్థులను చదివిస్తున్నాయి. దీంతో విద్యార్థులపై ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. చివరికి పరీక్షల రోజుల్లో పరీక్షా కేంద్రానికి తీసుకెళ్లే అవకాశం తల్లిదండ్రులకు కూడా ఇవ్వకుండా ఆయా విద్యా సంస్థలే సొంత బస్సుల్లో తీసుకెళుతున్నాయి. పరీక్ష ముగియగానే తీసుకొచ్చి తర్వాత పరీక్షకు సన్నద్ధత మొదలు పెట్టిస్తున్నారు. ఇలా చేయడం వల్ల విద్యార్థుల మానసిక పరిస్థితిపై ప్రభావం చూపించే అవకాశం ఉందని చెబుతున్నారు. కొంతకాలంగా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీలు కూడా ప్రైవేటు దారి పడుతున్నాయి. మరీ ఆ స్థాయిలో కాకపోయినా.. పరీక్షలు సమీపించే కొద్దీ విద్యార్థులకు రోజూ స్లిప్‌టెస్ట్‌లు, మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నాయి. దీంతో ప్రభుత్వ విద్యాసంస్థల్లోనూ టాప్ మార్కులు భారీగా పెరిగాయి.

### రాత కాదు.. సబ్జెక్టే ముఖ్యం!

ఒకప్పుడు గణితం, సైన్స్‌లాంటి సబ్జెక్టుల్లో నూరుశాతం మార్కులు వేసినా భాషా సబ్జెక్టుల్లో ఒకట్రెండు మార్కులు తగ్గేవి. ఇంగ్లిష్, హిందీ, తెలుగు సబ్జెక్టుల్లో ఎక్కడో చిన్న స్పెల్లింగ్ పొరపాటు కనిపించినా ఆ మేరకు ఒకటో అరో మార్కు తగ్గించేవారు. కానీ, ఇప్పుడు భాషా సబ్జెక్టుల్లోనూ విద్యార్థులు నూరు శాతం మార్కులు సాధించేస్తున్నారు. గతంలో చేతిరాతను కూడా టీచర్లు ప్రామాణికంగా తీసుకునేవారు. ఇప్పుడు చేతిరాత ఎలా ఉన్నా.. సబ్జెక్టుపై పట్టు ఉందని భావిస్తే.. మార్కులు వేస్తుండడం విద్యార్థులకు కలిసి వస్తోంది. ఇదంతా మారిన విద్యావిధానానికి అద్దం పడుతోంది.

THARANGALU DAILY NEWS
సోమవారం, 20 ఏప్రిల్, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# హలో ముదిరాజ్ చలో కోకాపేట్

- కోకాపేట గడ్డపై ముదిరాజ్ బిడ్డల "వంటావార్పు"
- ముదిరాజ్ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలి
- ముదిరాజ్ జనసేన రాష్ట్ర అధ్యక్షుడు కూతురు రాజు ముదిరాజ్



**హైదరాబాద్,19 ఏప్రిల్,తరంగాలు** : ముదిరాజ్ సామాజిక వర్గ సమస్యల పరిష్కారం కోసం మరియు హక్కుల సాధన దిశగా నిర్వహిస్తున్న పోరాటంలో భాగంగా, ముదిరాజ్ జనసేన రాష్ట్ర అధ్యక్షుడు కూతురు రాజు ముదిరాజ్ నేతృత్వంలో కోకాపేటలో మే 3వ తేదీన భారీ వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.ఆదివారం హన్మకొండలో హలో ముదిరాజ్ చలో కోకాపేట్ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు.ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు, మన ఐక్యతను చాటిచెప్పేందుకు ఈ వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కూతురు రాజు ముదిరాజ్ ప్రకటించారు. వేలాది మంది ముదిరాజ్ భోజనాలు చేస్తూ మన నిరసనను తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యమానికి ముక్య అతిధిగా పిట్టల కిరణ్ ముదిరాజ్ మాట్లాడుతూ వంటావార్పు ద్వారా మన ఆవేదనను, ఆకలి కేకలను ప్రభుత్వానికి వినిపించడం. కుల బాంధవులందరూ ఒకే చోట కలిసి భోజనం చేస్తూ ఐక్యమత్యం చాటడం. ముదిరాజ్ రిజర్వేషన్ల పునరుద్ధరణ, రాజకీయ ప్రాధాన్యత మరియు ఇతర సామాజిక సమస్యల పరిష్కారం కోసం ఈ వేదిక ఏర్పాటు చెయ్యడం జరిగింది."మన హక్కుల కోసం చేసే ఈ పోరాటంలో ప్రతి ముదిరాజ్ బిడ్డ భాగస్వామి కావాలి. కోకాపేటలో జరిగే ఈ వంటావార్పు కార్యక్రమం రాష్ట్ర చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోవాలన్నారు.అందరం కలిసి మన బలాన్ని చాటుదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ముదిరాజ్ సోదరులు, నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జన సేన రాష్ట్ర నాయకులు పిట్టల రమేష్ ముదిరాజ్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ శ్రీరంగం సాగర్ ముదిరాజ్, హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు గోనెల అనురాధ మహేందర్, ప్రధాన కార్యదర్శులు మురళి కృష్ణ ముదిరాజ్ , సతీష్ముదిరాజ్ , జిల్లా యూత్ అధ్యక్షులు పెండ్యాల విజేందర్ ముదిరాజ్, జిల్లా నాయకులు గోల్కొండ రాజు ముదిరాజ్,రవివర్మ ముదిరాజ్, బండి రాజు ముదిరాజ్,రోహిత్ ముదిరాజ్ కళ్యాణ్ ముదిరాజ్,రవికుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పై బదిలీ అవుతున్న కామరాజుకు ఘన సన్మానం



**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 19, ( తరంగాలు)**: ఇల్లందు సింగరేణి ఏరియాలో జమ్మేదారుగా విధులు నిర్వహించి, కొత్తగూడెం సింగరేణి ఏరియాకు జూనియర్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొంది బదిలీ అవుతున్న కామరాజును సింగరేణి సెక్యూరిటీ గార్డులు, యూనియన్ నాయకులు, సింగరేణి కార్మికులు, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇల్లందు సింగరేణి జిఎం వీసం కృష్ణయ్య మాట్లాడుతూ, కామరాజు జామ్మె దారుగా సింగరేణి సెక్యూరిటీ గార్డు, ప్రైవేటు సెక్యూరిటీ గార్లులను సమ్మెలీతం చేసుకొని సింగరేణి పరిరక్షణ కోసం నిరంతరం శ్రమించారన్నారు. ఉద్యోగులతో సౌహార్ధంగా ప్రవర్తించిన తీరు, ఆయన మంచితనమే ఉన్నతాధికారులను మెప్పించి ఈ పదోన్నతిని అందించినదని అభిప్రాయపడ్డారు. 1992 నుండి సింగరేణి లో వివిధ ఉద్యోగాలను చేస్తూ సింగరేణి అభివృద్ధికి సహకరించారన్నారు. రానున్న రోజులలో కామరాజు మరెన్నో ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కే. సారయ్య, ఏఐటీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, ఐ ఎన్ టి యు సి నాయకులు జి వెంకటేశ్వర్లు, లింగాల జగన్నాథం,22 వ వార్డ్ కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్, కాంగ్రెస్ నాయకులు రాయల్ మున్న, సింగరేణి అధికారులు అంజిరెడ్డి, తుకారాం,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన కౌన్సిలర్లకు సన్మానం

**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,ఏప్రిల్.19**, తరంగాలు:కేసముద్రం మున్సిపాలిటీ గిరిజన మహిళ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన బానోత్ సునీత వెంకన్న వార్డు కౌన్సిలర్ దారావత్ కిషోర్, బానోత్ విజయ,బానోత్ అరుణ లకు ఎన్నికైన సందర్భంగా ఆదివారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లో గిరిజన సంఘం అధ్యక్షులు గుగులోత్ దశ్రు నాయక్, ప్రధాన కార్యదర్శి బానోత్ వెంకన్న నాయక్ ఆధ్వర్యంలో గిరిజన మహిళా చైర్ పర్సన్ ,గిరిజన కౌన్సిలర్ లకు ఘనంగా సన్మాన నిర్వహించారు.ఈ సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్ , కోశాధికారి భీమానాయక్,ముఖ్య సలహాదారులు బానోత్ బాలు నాయక్, సోషల్ మీడియా ఇన్చార్జ్ గుగులోత్ రాజు నాయక్, బద్రు నాయక్, సర్వల్, దేవా తదితరులు పాల్గొన్నారు.




# ఖమ్మం జిల్లా యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

- పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన మేకల మల్లిబాబు యాదవ్, పుచ్చకాయల వీరభద్రం



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** : ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 3 లక్షలకు పైగా యాదవులు ఉన్నారని, గత సాధారణ ఎన్నికల్లో గణనీయమైన స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి వెన్నంటి ఉండి ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించుకోవడం జరిగిందని, జనాభా ప్రాతిపదికన జిల్లాస్థాయిలో రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పదవులకు అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం యాదవ్ కలిసి వినతి పత్రం సమర్పించారు.ఆదివారం నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, గుజ్జర్లపూడి రాంబాబు, తోటకూరి శివయ్య లతో కలిసి పిసిసి అధ్యక్షుని కలవడం జరిగింది. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కురుమ యాదవుల సమస్యలను గత ప్రభుత్వం విస్మరించడాన్ని తట్టుకోలేక రాష్ట్రవ్యాప్తంగా యాదవులు కురుమలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికారని, దానిలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పూర్తిస్థాయిలో కాంగ్రెస్ పార్టీ గెలవడానికి యాదవులు సహకరించారని, ఇప్పటివరకు ప్రభుత్వం ఏ అధికారిక కార్యక్రమం చేపట్టినా దానిని యాదవులు విజయవంతం చేస్తున్నారని,బీసీ కులాలలో అతిపెద్ద కులమైన యాదవ కులానికి పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరములు పూర్తయినప్పటికీ యాదవులకు ఎలాంటి పదవులు కల్పించకపోవడం దురదృష్టకరమని, యాదవుల ఐక్యత వల్ల గత ప్రభుత్వం గుడ్డిలో మెల్ల లాగా జిల్లా డిసిసిబి చైర్మన్ పదవి ఇచ్చిందని, తెలిపారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో గొర్రెల సంఘాల సభ్యులకు రెండు లక్షల రూపాయలు రుణం సదుపాయం కల్పిస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చాలని, గీత వృత్తిదారులకు మత్స్యకారులకు లాగా ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి ఎక్స్ గ్రేషియాప్రకటించాలని, రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల యూనియన్లకు ఎన్నికలు నిర్వహించాలని, కోకాపేటలో యాదవులకు కేటాయించిన భవనాన్ని వెంటనే అప్పగించాలని, పిసిసి అధ్యక్షుల ను కోరడం జరిగిందని, దీనిపై వారు సానుకూలంగా స్పందించి తప్పకుండా ఈ విషయాలన్నింటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆరెం.రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోతు గబ్రు నాయక్, ధనియాకుల వీరన్న యాదవ్, ఏపూరి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ అందుబాటులో ఖమ్మం కేజీహెచ్ ఆసుపత్రి సేవలు





- గ్యాస్ట్రో హాస్పిటల్ ను ప్రారంభించిన తుమ్మల యుగంధర్,తుంబురు దయాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** : ఖమ్మం గుమ్మంలో అధునాతన వైద్యశాల ఆదివారం ప్రారంభమైంది. జీవనశైలి మార్పుల వల్ల వస్తున్న అనేక రకాల గ్యాస్ట్రిక్ సమస్యలకు ప్రజల్లో చైతన్యం అవగాహన కల్పించడంతోపాటు అధునాతన వైద్య సేవలు కూడా అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని, దాన్లో భాగంగా ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్లో ఖమ్మం గ్యాస్ట్రో హాస్పిటల్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆసుపత్రి ప్రారంభోత్సవానికి విచ్చేసిన పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం గ్యాస్ట్రో హాస్పిటల్ ను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజతో కలసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయ కార్యదర్శి తుంబూరు దయాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాత మధు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో హైదరాబాద్ స్థాయి అధునాతన వైద్య సౌకర్యాలు కల్పించడం చాలా సాహసోపేతం అన్నారు. ఈ సందర్భంగా కేజీహెచ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జీవీ), మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ ముదిరెడ్డి అనిమేష్ రెడ్డి, గైనకాలజిస్ట్ డాక్టర్ విష్ణు ప్రియ, డైరెక్టర్ అడ్మిన్ అరుణ గోగిరెడ్డి, డైరెక్టర్ మార్కెటింగ్ స్వాతి రెడ్డి పరుపాటి లను పలువురు వైద్య ప్రముఖులు, రాజకీయ వ్యాపార వాణిజ్య ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా తమ వంతు ఆధునిక వైద్యశాలను ఖమ్మం నగరంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. డాక్టర్ తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో హైదరాబాద్ స్థాయి వైద్య సేవలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన కేజీహెచ్ వైద్య బృందాన్ని అభినందించారు. ఎమ్మెల్సీ తాత మధు మాట్లాడుతూ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టుల అవసరం ఖమ్మం నగరానికి మరింతగా ఉందని అన్నారు. కేజీహెచ్ ప్రారంభంతో కొంతవరకు ఈ లోటు భర్తీ అయ్యే అవకాశం ఉందన్నారు. మరో ముఖ్య అతిథి తుంబురు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో అనేకమంది గ్యాస్ట్రిక్ సమస్యలతో బాధపడుతూ సరైన వైద్యం అందక ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో కేజీహెచ్ ఆసుపత్రి ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ కు సమీపంలో గత 50 ఏళ్లుగా అనేకమంది వైద్యులు సేవలందించిన భవనంలో నూతనంగా కేజీహెచ్ ఆసుపత్రిని ప్రారంభించడం వల్ల మరింతమంది ప్రజలకు గ్యాస్ట్రిక్ వైద్యం సమీపంలోకి వచ్చినట్లు అయిందన్నారు.అభినందనల వెల్లువ..కేజీహెచ్ ఆసుపత్రి ప్రారంభోత్సవ సందర్భంగా ఆసుపత్రి వైద్య బృందం డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జివి) డాక్టర్ ముదిరెడ్డి అనిమేష్ రెడ్డి, డాక్టర్ విష్ణుప్రియ లను పలువురు రాజకీయ వ్యాపార వాణిజ్య వైద్య సామాజిక ప్రముఖులు కలిసి అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి, నగరంలోని ప్రముఖ గేటెడ్ కమ్యూనిటీ శ్రీరామ్ హిల్స్ రెసిడెన్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు మందడపు సుజాత రెడ్డి, కార్యదర్శి నున్న రాధాకృష్ణ, జాయింట్ సెక్రెటరీ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సంతోష్, ఈసీ సభ్యులు కోట వెంకటరెడ్డి, స్నేహ దయాగ్నస్టిక్స్ అధినేత గొట్టిముక్కల నర్సిరెడ్డి,గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కొండపల్లి శేష ప్రసాద్, ప్రముఖ ఉపాధ్యాయ సంఘం నాయకులు గుడిద శ్రీనివాసరావు, నగరంలోని ప్రముఖ వ్యాపార సంస్థ తెలంగాణ ఏజెన్సీస్ మేనేజింగ్ పార్ట్నర్ మోటమర్రి లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నగర నాయకులు గౌని హనుమంతరావులు పాల్గొన్నారు. ప్రముఖ వైద్యుల అభినందనల వెల్లువ..కేజీహెచ్ ఆసుపత్రి ప్రారంభోత్సవం సందర్భంగా నగరంలోని పలువురు వైద్య ప్రముఖులు కేజీహెచ్ బృందాన్ని అభినందించారు. ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ గుర్నాధరావు, ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ కంభంపాటి నారాయణరావు, ప్రముఖ ఆర్థో సర్జన్ డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ బొల్లికొండ శ్రీదేవి, పలమనాలజిస్ట్ డాక్టర్ గోపగాని సురేందర్, న్యూరో ఫిజీషియన్ డాక్టర్ పెద్దిరెడ్డి సుదీంధర్ రెడ్డి, పీడియాట్రిషన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్, ప్రముఖ వైద్యులు డాక్టర్ గంగరాజు, డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ప్రముఖ శాస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ ఎస్ పాపారావులతో పాటు ఇంకా పలువురు వైద్య ప్రముఖులు కేజీహెచ్ బృందాన్ని అభినందించారు. పలువురు రాజకీయ ప్రముఖుల అభినందనలు.. కేజీహెచ్ ఆసుపత్రి ప్రారంభోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నగర కార్పొరేషన్ అధ్యక్షులు దీపక్ చౌదరి, కార్యదర్శి వడ్డెబోయిన శ్రీనివాసరావులతో పాటు సేవా భారతి నుంచి నారాయణరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావు, బిజెపి రాష్ట్ర నాయకులు గెల్లా సత్యనారాయణ, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నుంచి అశోక్, జర్నలిస్టు సంఘాల నుంచి నాయకులు ఆకుతోట ఆదినారాయణ, కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి ఇంకా పలు రంగాల ప్రముఖులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# రైతులు అపోహాలు చెందవద్దు

ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్. 19, తరంగాలు: రైతులు అపోహాలు కిందవద్దని ప్రతి ధాన్యపు గింజలు కొంటామని ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం నాడు కేసముద్రం మార్కెట్ కమిటీ మార్క్ పెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలులో భాగంగా బేరువాడ రెవిన్యూ గ్రామానికి చెందిన రైతుల మొక్కజొన్న ఉత్పత్తులను గ్రామానికి కేటాయించిన షెడ్యూల్ ప్రకారం మార్కెట్ యార్డుకు ట్రాక్టర్ల ద్వారా తీసుకొచ్చారు. ఈమేరకు వ్యవసాయ శాఖ సహకార శాఖ, మార్కెటింగ్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు నాణ్యత ప్రమాణాలను పరిశీలించి రైతుల మొక్కజొన్న ధాన్యాన్ని మార్కెట్ లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాలకు కేటాయించిన తేదీలలో రైతులు తమ మక్కలను కేసముద్రం మార్కెట్లో చేపట్టిన మక్కల కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. రైతులు ఎలాంటి అపోహాలు చెందవద్దని రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామన్నారు. మొక్కల కొనుగోలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వారి వెంట ధన్నసరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి అమరలింగేశ్వరరావు, ఎస్సై-2 నరేష్,వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు ఎన్. సాయికిరణ్,వి.లావణ్య పంచాయతీ కార్యదర్శులు,సెంటర్ ఇంచార్జీలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు 11శాతం రిజర్వేషన్ ప్రకారం పదవులు కేటాయించాలి

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్: పిడమర్తి రవి



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** తెలంగాణ రాష్ట్రంలో కులగణన లెక్కల ప్రకారం మాదిగ జనాభా అతిపెద్దది అని, దాదాపు 37 లక్షల జనాభా ఉందని, 11% ఉన్నటువంటి మాదిగలకు అన్ని విషయాల్లో అంతే శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ప్రెస్ క్లబ్‌లో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నుండి మాదిగలు ఐదు మంది మాత్రమే ఉన్నారని, ఎంపీలు, ఎమ్మెల్సీ లేరని, నామినేటెడ్ పోస్టుల్లో ఒకే ఒక మాదిగ ఉన్నాడని పేర్కొన్నారు. ప్రభుత్వం చెప్పిన లెక్కలకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి అవకాశాలకు పొంతన లేకుండా పోయిందన్నారు. ఇకపై ప్రభుత్వం ఇచ్చే ఏ నియమకాలవైనా మాదిగలకు 11% వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న నామినేటెడ్ పోస్టులలో, జిల్లా పరిషత్ ఎన్నికలలో జిల్లా పరిషత్ చైర్మన్గా మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోరుతున్నామన్నారు.

మధిర మా మాదిగల ఆత్మ టిపిసిసి మాజీ కార్యదర్శి వక్కలగడ్డ చంద్ర శేఖర్

మధిర మా మాదిగల ఆత్మగౌరవమని టిపిసిసి మాజీ కార్యదర్శి వక్కలగడ్డ చంద్రశేఖర్ పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనగణనచేయించి ఆ నివేదిక నివేదికను పబ్లిక్ డొమైన్ ద్వారా ప్రజలందరికీ అందుబాటులో తెచ్చి అందరి జాతకాలను బయటపెట్టిన మాదిగల పెద్దన్న, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నానన్నారు. రాష్ట్రంలోనే మాదిగ జాతి 37 లక్షలకు పైచిలుకు ఉందని, ఖమ్మం జిల్లాలో 2 లక్షలకు పైగా అతిపెద్ద కులంగా ఉందని అన్నారు. జిల్లాలో రెండు ఎస్సీ సీట్లలో మధిర మాల దాసరి 0.01 శాతం, సత్తుపల్లిలో మాల సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేగా ఉన్నారన్నారు. జిల్లాలో ఎస్సీలలో మూడింటి రెండువంతులు ఉన్న మాదిగలకు కనీసం ఏదులాపురం మున్సిపల్ చైర్మన్ కూడా దక్కకుండా కుట్రలు చేశారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే మధిరలో అత్యధిక మాదిగలు 60 వేల వరకు ఉన్నారని, అటువంటి చోట కూడా మాదిగ గాని, కనీసం మాల గాని లేరని, ఎస్సీ ఉపకులానికి చెందిన వారు ఎమ్మెల్యేగా ఉన్నారన్నారు. దీనిపై పార్టీ పెద్దలు రాహుల్ గాంధీని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వాస్తవాలు తెలియజేస్తామన్నారు. మధిర నియోజవర్గం మాదిగల ఆత్మగౌరవమని, ఈసారి కచ్చితంగా మధిరను సాధించి తీరుతామన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న రెండు ఎస్సీ సీట్లను మాదిగలకే సాధించి తీరుతామన్నారు. జిల్లాలో మాదిగలు ఎప్పుడూ కాంగ్రెస్ పక్షానే నిలబడి గెలుపులో కీలకపాత్ర పోషించారని, అటువంటి వారికి కనీసం ప్రాతినిధ్యం లేకపోవడమనేది అత్యంత దురదృష్టకరమని అన్నారు. మాదిగలకు జరిగిన ఈ అన్యాయాన్ని వెంటనే భర్తీ చేయాలని, ప్రస్తుతం జరుగుతున్న కార్పొరేషన్ చైర్మన్ పదవులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పదవుల్లో ఖవ్న?మం జిల్లా మాదిగలకు కేటాయించి న్యాయం చేయాలని కోరారు. ఖమ్మం జిల్లాలో మాదిగలకు జరిగిన అన్యాయాన్ని గురించి ముఖ్యమంత్రికి, టిపిసిసి అధ్యక్షులు దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే న్యాయం జరిగే విధంగా వారు సిఫార్సు చేయాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా బీసీ కులాలకు చెందిన వారు ఖమ్మం జిల్లాలో 50% పైగా ఉన్నారని, వారికి కూడా ఎంతో అన్యాయం జరిగిందని, రాబోయే ఎన్నికల్లో వారికి కూడా ఒక ఎమ్మెల్యే సీటు, ఖమ్మం లోక్‌సభ సీటును కేటాయించి ఆయా వర్గాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ బొబ్బిలి భరత్ చంద్ర, కూసుమంచి మాజీ ఎంపీపీ ఎడవల్లి ముత్తయ్య, కనకం మైసయ్య, కోటపుర్తి భాస్కర్, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు తొల రాకేష్, జిల్లా విజయకుమార్, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి



- పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన మేకల మల్లిబాబు యాదవ్, పుచ్చకాయల వీరభద్రం


**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 19, ( తరంగాలు):** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 3 లక్షలకు పైగా యాదవులు ఉన్నారని, గత సాధారణ ఎన్నికల్లో గణనీయమైన స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి వెన్నంటి ఉండి ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించుకోవడం జరిగిందని, జనాభా ప్రాతిపదికన జిల్లాస్థాయిలో రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పదవులకు అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం యాదవ్ కలిసి వినతి పత్రం అందజేశారు.

ఆదివారం నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, గుజ్జర్లపూడి రాంబాబు, తోటకూరి శివయ్య లతో కలిసి పిసిసి అధ్యక్షుని కలవడం జరిగింది. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ, కురుమ యాదవుల సమస్యలను గత ప్రభుత్వం విస్మరించడాన్ని తట్టుకోలేక రాష్ట్రవ్యాప్తంగా యాదవులు కురుమలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికారని, దానిలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పూర్తిస్థాయిలో కాంగ్రెస్ పార్టీ గెలవడానికి యాదవులు సహకరించారని, ఇప్పటివరకు ప్రభుత్వం ఏ అధికారిక కార్యక్రమం చేపట్టినా దానిని యాదవులు విజయవంతం చేస్తున్నారని,బీసీ కులాలలో అతిపెద్ద కులమైన యాదవ కులానికి పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరములు పూర్తయినప్పటికీ యాదవులకు ఎలాంటి పదవులు కల్పించకపోవడం దురదృష్టకరమని అన్నారు. యాదవుల ఐక్యత వల్ల గత ప్రభుత్వం గుడ్డిలో మెల్లలాగా జిల్లా డిసిసిబి చైర్మన్ పదవి ఇచ్చిందని తెలిపారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో గొర్రెల సంఘాల సభ్యులకు రెండు లక్షల రూపాయలు రుణం సదుపాయం కల్పిస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చాలని, గీత వృత్తిదారులకు మత్స్యకారులకు లాగా ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి ఎక్స్ గ్రేషియాప్రకటించాలని, రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల యూనియన్లకు ఎన్నికలు నిర్వహించాలని, కోకాపేటలో యాదవులకు కేటాయించిన భవనాన్ని వెంటనే అప్పగించాలని, పిసిసి అధ్యక్షుల ను కోరడం జరిగిందని దీనిపై వారు సానుకూలంగా స్పందించి తప్పకుండా ఈ విషయాలన్నింటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆరెం.రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోతు గబ్రు నాయక్, ధనియాకుల వీరన్న యాదవ్, ఏపూరి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

- గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్.



**కల్వకుర్తి. ఏప్రిల్ 18. తరంగాలు ప్రతినిధి**
కల్వకుర్తి నియోజకవర్గం లోని వెల్దండ మండల కేంద్రానికి చెందిన నూతనగంటి సంపత్ ఎస్.ఓ. సత్యనారాయణ అనే బాధితుడికి ఎల్ఓసీ 4,00,000 లక్షల రూపాయల చెక్కును హైదరాబాద్ లోని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగాసర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారం తో బాధిత కుటుంబానికి సహకారంఅందించామనివారుతెలిపారు.ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు ముదికొండ కవిత రమేష్ ,నూతన గంటి కుమార్, రమేష్ బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల్లో ప్రమాదం

- డ్రైవర్ సురక్షితం, బీహార్ కూలికి తీవ్ర గాయాలు



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్.19, తరంగాలు: మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం మహమూద్‌పట్నం శివారులో గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల సందర్భంగా ఆదివారం ప్రమాదం చోటుచేసుకుంది. మెటీరియల్ తరలిస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బ్రిడ్జి అంచున వేలాడుతూ నిలిచిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. డ్రైవర్ సురక్షితంగా బయటపడగా, ఒక బీహార్ కూలీ తీవ్రంగా గాయపడ్డాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, హైవే నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో ఆదివారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో ట్రాక్టర్ ద్వారా నిర్మాణ సామగ్రిని తరలిస్తున్నారు. ఈ క్రమంలో బ్రిడ్జిపై ప్రయాణిస్తున్న ట్రాక్టర్‌కు ఎదురుగా, క్రింద వైపున రైతులు ఆరబోసిన మొక్కజొన్నలను తూర్పారపడం వల్ల దుమ్ము ఎగిసింది.ఆ దుమ్ము ఒక్కసారిగా డ్రైవర్ కళ్లలో పడటంతో ఆయన అకస్మాత్తుగా బ్రేక్ వేయగా, ట్రాక్టర్ నియంత్రణ కోల్పోయి బ్రిడ్జి అంచున వేలాడుతూ నిలిచిపోయింది. దీంతో అక్కడికక్కడే ఆందోళనకర పరిస్థితి నెలకొంది.ట్రాక్టర్ డ్రైవర్ ఎలాంటి గాయాలు లేకుండా సురక్షితంగా బయటపడినప్పటికీ, ట్రాక్టర్‌లో ఉన్న బీహార్‌కు చెందిన ఒక కూలీ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తిని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

## ఆదర్శ కళా ప్రియ యూత్ సమావేశం విజయవంతం చెయ్యాలి

- అధ్యక్షుడు దండు శ్రీనివాస్.

కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,ఏప్రిల్. 19, తరంగాలు:ఆదర్శ కళా ప్రియ యూత్ సమావేశం విజయవంతం చెయ్యాలని అధ్యక్షులు దండు శ్రీనివాస్ అన్నారు.గత35సంవత్సరాలనుండి ఆదర్శ కళాప్రియ యూత్ అనేక సామాజిక చైతన్య కార్యక్రమాలు చేస్తూ గ్రామ ప్రజల మెప్పు పొందుతూ వచ్చింది అని తెలియ చేశారు. అంతే కాకుండా జిల్లా స్థాయి క్రీడా పోటీలు, మహిళా మణులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా యూవత సన్మార్గం వైపు నడుచుకునేలా కృషి చేస్తూ వారిని ప్రోత్సహించడం కొరకు నూతన యూత్ కమిటీ ఎన్నుకోవడం కోసం ఏప్రిల్ 30న సమావేశం నిర్వహిస్తున్నాం అని ఈ కార్యక్రమం లో యూత్ సీనియర్ నాయకులు మరియు సభ్యులు సకాలంలో తప్పకుండ హాజరై ఈ కార్యక్రమం విజయవంతం చెయ్యాలి అని ఈ సందర్భంగా కోరారు.



THARANGALU DAILY NEWS
సోమవారం, 20 ఏప్రిల్, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ని సన్మానించిన కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్

- రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ నుండి దశరథ్ నాయక్ చేస్తున్న సేవలను కొనియాడిన మంత్రి శ్రీనివాస్ గౌడ్



**కల్వకుర్తి. ఏప్రిల్ 18 తరంగాలు ప్రతినిధి**
తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా వెళ్తున్న మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ ను కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సమక్షంలో ఘనంగా శాలువాతో సన్మానించిన కడ్తాల్ మాజీ జెడ్పిటిసి ఒ రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఒ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్



రెండున్నర సంవత్సరాల పాలనాలో అన్ని రంగాల్లో విఫలమైందని ప్రజలు కాంగ్రెస్ పాలనలో విసిగిపోయారని రాబోయేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమేనని అందుకుగాను ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ గెలుపు కోసం పాటుపడాలని రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. అలాగే కడ్తాల్ మండలంలో దశరథ్ నాయక్ రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తున్నసేవలనుకొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తో పాటు మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్. సర్పంచ్ శ్రీను నాయక్ మాజీ డైరెక్టర్ లయక్ అలీ. నాయకులు శ్రీనివాస్ యాదవ్ శ్రీకాంత్ యాదవ్ రాజేందర్ యాదవ్ టిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు

# మహిళా సర్పంచును గౌరవించని ఎమ్మెల్యే ఎందుకు


- ఎమ్మెల్యే కసిరెడ్డి తీరుపై సాలార్‌పూర్ సర్పంచ్ ప్రియారమేష్ ధ్వజం




**కల్వకుర్తి. ఏప్రిల్ 18 తరంగాలు ప్రతినిధి**
కడ్తాల్ మండలం,సాలార్‌పూర్ గ్రామ పంచాయతీలో ప్రోటోకాల్ ఉల్లంఘనపై స్థానిక సర్పంచ్ ప్రియా రమేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ్ రెడ్డి వ్యవహారశైలిని అప్రజాస్వామికంగా అభివర్ణించారు. ఆదివారం సాలార్ పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంబోత్సవ కార్యక్రమం లో?ప్రోటోకాల్ ఉల్లంఘించారని, కనీసం స్థానికంగా మహిళా సర్పంచ్ అని చూడకుండా అగౌరవపరిచారనిఆవేదనవ్యక్తంచేశారు. సర్పంచ్ మాట్లాడుత ామహిళ ాప్రజాప్రతినిధికిఅగౌరవపరి చేవిధంగాఒకబాధ్యతాయుతమైన పదవిలో ఉన్నఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఒక మహిళా సర్పంచ్‌ను విస్మరించడం మహిళా లోకాన్నిఅవమానించడమే అని అన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవులను అనుభవిస్తూ, అదే రాజ్యాంగంకల్పించినహక్కులనుకాలరాయడం సరికాదు, అని ప్రియా రమేష్ పేర్కొన్నారు. మహిళల పట్ల గౌరవం ఉందని చెప్పుకునే కాంగ్రెస్ నాయకుల చిత్తశుద్ధిఈఘటనతోతేటతెల్లమైందని,క్షేత్రస్థాయిలోమహిళాప్రజాప్రతినిధులకుదక్కుతున్న గౌరవం ఇదేనా అని ఆమె ప్రశ్నించారు.?డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే నేడు మనందరం పదవుల్లో ఉన్నాం. కానీ, అదే రాజ్యాంగం కల్పించిన ప్రోటోకాల్‌ను తుంగలో తొక్కి, మహిళలను అగౌరవపరిచే విధంగా ఎమ్మెల్యే ప్రవర్తించడం దురదృష్టకరంఅనివాపోయారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధులను గౌరవించాలని, లేని పక్షంలో ప్రజలే సరైన సమయంలో బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియుఉపసర్పంచ్ ,నాయకులు పాల్గొన్నారు.

# పలు శుభ కార్యాల్లో పాల్గొన్న వైస్ చైర్మన్ డాక్టర్ అల్లం రమ






కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,ఏప్రిల్ 19, తరంగాలు:పలు శుభకార్యాల్లో పాల్గొన్న కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు కేసముద్రం మున్సిపాలిటీ 13వ వార్డుకి చెందిన చిలువేరు కవిత కుమార్తె సహస్ర సేన నూతన వస్త్రలంకరణ వేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు..కేసముద్రం మున్సిపాలిటీ 14వ వార్డుకి చెందిన అయిత ప్రసాద్-స్వాతి కుమార్తె స్నేహా ప్రియ - లక్ష్మి మనోహర్ గుప్తా ఎంగేజ్మెంట్ వేడుకలకు హరి హర గార్డెన్స్ నందు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి ఎండి తాజోద్దీన్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్,కళాధర్, దినేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ఎండి సమీర్, రాజ్ శేఖర్,13వార్డు మహిళలు తదితరులు ఉన్నారు

# శ్రీఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం అందించిన సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలంయాదవ్



**కల్వకుర్తి. ఏప్రిల్ 18. తరంగాలు ప్రతినిధి.**
తలకొండపల్లి మండలం సంగాయపల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ 1,00,000 అక్షరాల లక్ష రూపాయలు విరాళంగా ప్రకటించడం విశేషంగా నిలిచింది. వారి ఈ దాతృత్వానికి గ్రామ ప్రజలు, భక్తులు, ముఖ్యంగా సంగాయపల్లి గ్రామ హనుమాన్ యువజన సంఘ సభ్యులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టేల నిర్మల శ్రీశైలం యాదవ్ పెద్ద మనసుతో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయా నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళాలు అందించడం ఎంతో గొప్ప విషయమని వారి కుటుంబ సభ్యులకు ఆంజనేయస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండి వారి కుటుంబసభ్యులుసుఖసంతోషాలతోఉండాలనిశ్రీఆంజనేయ స్వామిదేవాలయసంఘ సభ్యులు అన్నారు. రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టేల నిర్మల శ్రీశైలం యాదవ్ వారి భక్తి, దాతృత్వం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. భక్తి, సేవా భావంతో ముందుకు వచ్చిన దాతల సహకారంతో ఆలయ నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో మునుముందు కూడా మరింత మంది దాతలు ముందుకు వచ్చి శ్రీ హనుమాన్ దేవాలయనిర్మాణంకోసంవితోదికంగాఆర్థికసహాయసహకారాలు అందించాలని గ్రామ హనుమాన్ యువజన సంఘం సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. శ్రీఆంజనేయస్వామిసేవలోభాగస్వాములయ్యే ప్రతి దాతకు స్వామివారి కృప, ఆశీస్సులు లభిస్తాయి అని భక్తులు విశ్వాసం వ్యక్తం చేస్తూ, ఆలయ నిర్మాణం విజయవంతంగా పూర్తికావాలని ప్రార్థించారు.

# ఆధ్యాత్మిక కలయిక.. 'వాల్మీకి రామాయణం' కోసం జతకట్టిన ఇళయరాజా!




భారతీయ సంగీత శిఖరం, మాస్ట్రో ఇళయరాజా మరో అద్భుతమైన ఆధ్యాత్మిక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. బాలీవుడ్ నుంచి ప్రతిష్టాత్మక 'వాల్మీకి రామాయణం' ( ఎ ఖ శ్రీ ఎ అ ఎ అ =ఖ ఎ ఖ ఎ ఖ అ ఖ ) రాబోతుండగా ఈ చిత్రానికి ఆయన సంగీతం అందించబోతున్నాడు. ఈ విషయాన్ని తెలియజేస్తూ, ఇదొక ఆధ్యాత్మిక కలయిక.. సంగీతం ఇప్పుడు ఒక నైవేద్యం అంటూ చిత్ర బృందం సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. భావనా తల్వార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం, వాల్మీకి మహర్షి రచించిన అసలు సిసలు రామాయణ ఇతిహాసాన్ని వెండితెరపై ఆవిష్కరించనుంది. ఇప్పటికే భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రానికి ఇళయరాజా తన సంగీతంతో ప్రాణం పోయనున్నారు. విజువల్స్ మరియు సంగీతం పరంగా అత్యున్నత ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం 2026 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# సుర సుర సుర సుక్కలు తేరా సుట్టేద్దాం..



ప్రసిద్ధ దేవాలయాల్లో నిక్షిప్తమై ఉండే నేలమాళిగలు, వాటిలో దాగుండే నిధి నిక్షేపాలు, వాటి వెనుక రహస్యాలు, దైవ నిర్ణయాలు.. తదితర అంశాల మేళవింపుగా రూపొందుతున్న పానిండియా మైథలాజికల్ యాక్షన్ అడ్వెంచర్ 'నాగబంధం'. విరాట్‌కర్ణ కథానాయకుడిగా అభిషేక్ నామా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి కిశోర్ అన్నపురెడ్డి, నిషితా నాగిరెడ్డి నిర్మాతలు. నభా నటేష్, ఐశ్వర్యమీనన్ కథానాయికలు. జులై 3న సినిమా విడుదల కానున్నది.

ప్రమోషన్స్‌లో భాగంగా ఈ సినిమా నుంచి రెండో పాటను ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. 'సుర సుర సుర సుక్కలు తేరా సుట్టేద్దాం.. తర తర తర తోరణాలే కట్టేద్దాం' అంటూ సాగే ఈ పాటను సంప్రదాయ పెళ్లి సంబరాల ఆనందం, ఉత్సాహాన్ని ప్రతిబింబించేలా భారీ సెట్స్, గ్రాండ్ విజువల్స్‌తో రూపొందించారు. కాసర్ల శ్యామ్ రాసిన ఈ పాటను జునైద్ కుమార్, అభే స్వరపరచగా అనురాగ్ కులకర్ణి, కాలభైరవ, మంగ్లీ, సాహితి చాగంటి, కనకవ్వ, నల్గొండ గద్దర్ ఆలపించారు. గణేశ్ ఆచార్య కొరియోగ్రఫీ ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణ అని మేకర్స్ చెబుతున్నారు. ఎన్‌ఐకే స్టూడియోస్, అభిషేక్ పిక్చర్స్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే.

# మెగా మూవీలో కీ రోల్?

ఒకనాటి బాలీవుడ్ సూపర్‌స్టార్ అనిల్‌కపూర్ 'యానిమల్'తో సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టారు. అగ్ర హీరోల సినిమాల్లో ప్రాధాన్యత గల పాత్రలకు దర్శక,నిర్మాతలు కూడా అనిల్‌కపూర్ వైపే మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుతం ఆయన ఎన్టీఆర్, ప్రశాంత్‌నీల్ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. ఇదిలావుంటే.. మరో ప్రతిష్టాత్మక తెలుగు సినిమాలోనూ అనిల్‌కపూర్ భాగం కానునట్టు ఫిల్మ్ వర్గాల్లో ఓ వార్త బలంగా వినిపిస్తున్నది. అగ్ర హీరో చిరంజీవి కథానాయకుడిగా కేఎస్ రవీంద్ర(బాబీ) తెరకెక్కించనున్న చిత్రంలో అనిల్‌కపూర్ కీలక పాత్ర పోషించనున్నారట. ఇటీవలే బాబీ ఆయనకు కథ వినిపించడం, పాత్ర నచ్చడంతో అనిల్ ఓకే చెప్పడం జరిగిపోయిందని ఫిల్మ్‌నగర్ టాక్. ఇప్పటికే ఈ సినిమాలో మోహన్‌లాల్ నటిస్తున్నట్టు వార్తలొస్తున్నాయి. ఇప్పుడు అనిల్ కూడా తోడైతే పానిండియా మార్కెట్‌కి ఢోకా ఉండదంటూ పలువురు అభిప్రాయపడుతున్నారు.

## నెల్లికల్ గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తా

- గ్రామ సర్పంచ్ వటాల శ్రీనివాస్ గౌడ్



నల్గొండ అర్సీ, ఏప్రిల్ 19, తరంగాలు :నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలం నెల్లికల్ గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నానని ఆ గ్రామ సర్పంచ్ వాటాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను గ్రామ సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయ్ వీర్ రెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను కాంగ్రెస్ పార్టీ అధికారం ఉన్నప్పుడే పూర్తి అయ్యే అవకాశం ఉందని అన్నారు. ఇప్పటివరకు తమ గ్రామానికి 20 ఇందిరమ్మ ఇల్లు వచ్చాయని అన్నారు.తమ గ్రామంలో మంచినీటి సమస్య గాని, విద్యుత్ సమస్య కానీ ఏమీ లేవని అన్నారు. రానున్న కాలంలో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

- రూపాయలు 20,000 ఆర్థిక సాయం అందజేసిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,
- పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, ఏప్రిల్ 19,తరంగాలు:** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుని కుటుంబనికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, పరుపాటి శ్రీనివాస్ రెడ్డి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోబీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మైస వెంకటేశం కూతురు మైస రాణి కి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, దేవరుప్పుల మండల పార్టీ నాయకులు ఏలె సుందర్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, మండల పార్టీ నాయకులు చందు మల్లేష్, సుధం మహేందర్, కుంట రాంబాబు, ఎండీ అక్బర్, ఎనగందుల యాదగిరి, బల్లెం యాదగిరి, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, ఐత జంపి, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నుండి గజావెల్లి ప్రసాద్ సస్పెండ్



**రాయపర్తి, ఏప్రిల్ 19,తరంగాలు** : రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.రాయపర్తి మండలం తిర్మాలయాపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు దోకుడు దేవేందర్ అధ్యక్షతన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న మాజీ సర్పంచ్ గజావెల్లి అనంత ప్రసాద్ ను పార్టీ సభ్యత్వం, పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు గ్రామ పార్టీ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ కమిటీ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కృషి,పట్టుదల,లక్ష్యసాధనే విజయానికి మార్గం





- సాయిశ్రేష్టిత విజయం యువతకు స్ఫూర్తి
- ఇంటర్మీడియట్ సెకండియర్ లో మొదటి ర్యాంకు సాధించిన తీగల
- సాయిశ్రేష్టితను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 19,తరంగాలు : కృషి,పట్టుదల,లక్ష్యసాధనే విజయానికి** మార్గమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ భీమారం గ్రామానికి చెందిన తీగల భరత్ కుమార్తె తీగల సాయిశ్రేష్టిత ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బైపీసీ గ్రూపులో 997/1000 మార్కులతో రాష్ట్ర ప్రథమ ర్యాంక్ సాధించి విశేష ప్రతిభ కనబరిచిన సందర్భంగా, ఆదివారం హన్మకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించి కుటుంబానికి, భీమారాం గ్రామానికి, వరంగల్ నగరానికి గర్వకారణంగా నిలిచిన తీగల సాయిశ్రేష్టితను శాలువాతో ఘనంగా సత్కరించి స్వీట్ తినిపించి, బుద్ధుడి విగ్రహాన్ని అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేశారు.విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని, సాయిశ్రేష్టిత సాధించిన ఈ విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత విజయాలు సాధించి వైద్య రంగంలో సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిన్నింటి అనిల్ రావు, ఈగ దామోదర్ తో పాటు ఆమె కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మం సమ్మేళనంలో పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకటరమణ



**వర్ధన్నపేట ప్రతినిధి, ఏప్రిల్ 19,తరంగాలు** : వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ పంచాయతీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన హిందూ ధర్మ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరంధామ ఆశ్రమము, పంచముఖ హనుమాన్ పీఠము కరీంనగర్ పూజ్య శ్రీ శ్రీ శ్రీ పర బ్రహ్మ నంద గిరి స్వామీజీ పాల్గొన్నారు. వారితో పాటు రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ పాల్గొన్నారు.ప్రధాన వక్తగా ఆర్.ఎస్.ఎస్ ,అఖిల భారతీయ కార్యకారిణి సదస్సులు చెందిన పెద్దలు భాగయ్య వ్యవహరించారు. కార్యావహిక సేవిక సమితి పోకల జ్యోతి హాజరయ్యారు.ఈ సందర్భంగా నిర్వహణ కమిటీ అధ్యక్షులు పెద్దగోని కవిరాజు ,పరంధామ ఆశ్రమము, పంచముఖ హనుమాన్ పీఠము కరీంనగర్ పూజ్య శ్రీ శ్రీ శ్రీ పర బ్రహ్మ నంద గిరి



స్వామీజీ చేతులమీదుగా డాక్టర్ వన్నాల వెంకటరమణ కు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజల ప్రముఖులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేటలో ఘనంగా హిందూ ధర్మ సమ్మేళనం

- కుటుంబ వ్యవస్థే భారతీయ వైభవానికి పట్టుకొమ్మ
- మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయ భారతి
- విభిన్న రకాలుగా హిందూత్వంపై కుట్రలు సీనియర్ న్యాయవాది కరుణా సాగర్
- సనాతన ధర్మ పరిరక్షణే హిందువుల నినాదం కావాలని ఆధ్యాత్మిక వేత్త శ్రీకాంత శర్మ పిలుపు



**వర్ధన్నపేటప్రతినిధి, ఏప్రిల్ 19,తరంగాలు** : వర్ధన్నపేటలో హిందూ ధర్మ సమ్మేళనం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.సనాతన ధర్మ పరిరక్షణకు హిందువులు కంకణం కట్టుకోవాలని, భారతీయ వైభవానికి పునాదిగా నిలిచిన కుటుంబ వ్యవస్థను కాపాడుకుంటూ వివిధ రూపాల్లో హిందూత్వంపై జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టాలని వక్తలు పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ కేంద్రంలోని భారతీయ నాటక కళా సమితిలో హిందూ ధర్మ సమ్మేళనం జరిగింది. విశిష్ట అతిథిగా హిందూ ధర్మ చక్రం వ్యవస్థాపకులు శ్రీకాంత శర్మ, ముఖ్య అతిథిగా జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయ భారతి, ప్రధాన వక్తగా తెలంగాణ హైకోర్టు సీనియర్ న్యాయవాది కరుణా సాగర్ హాజరయ్యారు. జై శ్రీరామ్ నినాదాలతో సభా ప్రాంగణం హోరెత్తిపోయింది. ముందుగా మాట్లాడిన సీనియర్ న్యాయవాది కరుణా సాగర్, భారతీయ వైభవాన్ని కళ్లకు కట్టినట్లుగా వివరించారు. శతాబ్దాల పాటు విదేశీ శక్తులు భారతీయతపై సాగించిన దురాగతాలను ఏకరవు పెట్టిన ఆయన, ప్రస్తుత సమాజ పెడపోకడలను జాగ్రత్తగా గమనించాలని సూచించారు. హిందూ అమ్మాయిలే టార్గెట్ గా సాగుతున్న కుట్రలను ఎప్పటికప్పుడు ఛేదిస్తూ పరస్పరం అండగా నిలవాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం మాట్లాడిన జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి, కుటుంబ వ్యవస్థ గొప్పదనాన్ని సోదాహరణంగా చెప్పుకొచ్చారు. విదేశీ, స్వదేశీ శత్రువుల దాడులను తట్టుకుంటూ ఇప్పటికీ హిందూత్వం నిలిచి ఉందంటే దానికి కుటుంబ వ్యవస్థే కారణమన్న ఆమె, ఈ వ్యవస్థను కాపాడుకోవాలని హితవు పలికారు. పంచ పరివర్తన ద్వారా వ్యక్తిగతంగా, సమాజపరంగా మార్పులు తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. హిందువుల ఐనైక్యతే హిందూత్వానికి ఇబ్బందికరంగా మారుతోందని హిందూ ధర్మ చక్రం వ్యవస్థాపకులు శ్రీకాంత శర్మ ఆవేదన వ్యక్తం చేశారు. సనాతన హిందూ ధర్మ పరిరక్షణతోనే మన దేశం విశ్వగురువుగా ఎదుగుతుందన్నారు. ప్రపంచానికి జ్ఞానాన్ని ప్రసాదించిన దేశాన్ని విదేశీ కుట్రల నుంచి కాపాడుకోవాలనన్నారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట, కొత్తపల్లి, ల్యాబర్తి గ్రామాల నుంచి ప్రముఖులతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. వేద పండితులచే శ్రీమహాలక్ష్మి యాగం ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలుహిందూ ధర్మ సమ్మేళనంలో భాగంగా వేద పండితుడు కలకోట గోపాలాచార్యులు ఆధ్వర్యంలో శ్రీ మహాలక్ష్మి యాగం జరిగింది. వేద మంత్రోచ్చారణలతో సభా ప్రాంగణం మార్మోగిపోయింది. దంపతులు, మహిళలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అలాగే, చిన్నారులు చెన్న హారిణి గీతాలాపన, తుమ్మల అక్షర, చైత్రల సాంస్కృతిక ప్రదర్శనలు సభికులను అలరింప చేశాయి.



THARANGALU DAILY NEWS
సోమవారం, 20 ఏప్రిల్, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## ఎముకలు బలంగా ఉండాలంటే క్యాల్షియం మాత్రమే చాలదు.. ఇవి కూడా అవసరమే



ఎముకలు బలంగా ఉండాలంటే కేవలం కాల్షియం సరిపోతుందని చాలామంది భావిస్తారు. కానీ వాస్తవానికి ఎముకల ఆరోగ్యం కోసం కాల్షియం మాత్రమే కాదు, ఇతర ఖనిజాలు, యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ పోషకాలు, అలాగే శరీరంలో పోషకాల శోషణకు సహాయపడే అంశాలు కూడా అవసరం. పోషకాహార నిపుణుల ప్రకారం, రోజువారీ ఆహారంలో కొన్ని సాధారణ పదార్థాలను చేర్చడం ద్వారా ఎముకలను బలంగా ఉంచుకోవచ్చు. ఎముకల బలానికి, ఆరోగ్యానికి సహాయపడే ఆహారాల గురించి పోషకాహార నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

### ఈ పోషకాలు కావాలి..

నువ్వులు ఎముకల ఖనిజీకరణకు ఎంతో ఉపయోగపడతాయి. రోజుకు ఒక టేబుల్ స్పూన్ నువ్వులు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వీటిలో క్యాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్ వంటి ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఎముకల నిర్మాణం, సంరక్షణకు కీలకం. అంతేకాకుండా యాంటీ ఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, జింక్, ఐరన్, కాపర్ వంటి ఖనిజాలు కూడా నువ్వుల్లో లభిస్తాయి. అలాగే మష్రూమ్స్ఎముకల సాంద్రతను పెంచడంలో సహాయపడతాయి. రోజుకు ఒక బౌల్ మష్రూమ్స్ తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. మష్రూమ్స్‌లో విటమిన్ ఐ సహజంగా లభిస్తుంది, ఎందుకంటే ఇవి సూర్యకాంతికి గురవుతాయి. ఈ విటమిన్ కాల్షియం శోషణకు అవసరం. అదనంగా సెలీనియం, పొటాషియం వంటి ఖనిజాలు కూడా వీటిలో ఉంటాయి.

### వీటిని తీసుకుంటే మేలు..

అదే విధంగా పసుపు కీళ్ల నొప్పి, గట్టితనాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. రోజుకు ఒక టీ స్పూన్ పసుపు తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉన్న కర్కుమిన్ అనే పదార్థం వాపును తగ్గించి, ఎముకలు దెబ్బతినడాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇక అక్రోట్లు కీళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, వాపులను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. రోజుకు నాలుగు అక్రోట్లు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉండటం వల్ల దీర్ఘకాలిక వాపులను తగ్గించి, ఎముకలు, కీళ్ల ఆరోగ్యాన్ని కాపాడుతాయి. ఎముకల బలం కోసం కేవలం సప్లిమెంట్స్‌పై ఆధారపడకుండా, ప్రతిరోజూ తీసుకునే ఆహారంలో సమతుల పోషకాలు ఉండేలా చూసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. రోజువారీ ఆహార అలవాట్ల ద్వారానే నిజమైన ఎముకల బలం నిర్మితమవుతుందని స్పష్టం చేస్తున్నారు.

## కాల్షియం సప్లిమెంట్లు తీసుకున్నా.. పనిచేయకపోవడానికి కారణాలివే..




చాలా మంది శరీరంలో కాల్షియం లోపం ఉందని భావించి కాల్షియం సప్లిమెంట్లు తీసుకోవడం ప్రారంభిస్తారు. అయితే వాటిని తీసుకున్నప్పటికీ ఎముకల నొప్పి, బలహీనత తగ్గకపోవడం చాలా మందికి కనిపించే సమస్య. దీనికి అనేక కారణాలు ఉండవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఎముకల ఆరోగ్యానికి కాల్షియం ముఖ్యమైన పోషకం అయినప్పటికీ, కేవలం కాల్షియం మాత్రమే సరిపోదు. ఎముకల ఆరోగ్యం అనేక పోషకాలు, జీవనశైలి మీద ఆధారపడి ఉంటుంది. అందుకే సప్లిమెంట్లు తీసుకున్నా కొంతమందికి ఉపశమనం లభించకపోవచ్చు.

వైద్య నిపుణుల ప్రకారం, దీనికి ముఖ్యమైన కారణం శరీరం కాల్షియంను సరిగా గ్రహించలేకపోవడం. అలాగే విటమిన్ ఐ, మెగ్నీషియం, విటమిన్ ఖ2 వంటి పోషకాల లోపం కూడా ఎముకల బలహీనతకు కారణమవుతుంది. ఈ పోషకాలు కాల్షియంను ఎముకల్లోకి చేరేందుకు సహాయపడతాయి. అలాగే సరైన ఆహారం లేకపోవడం, సూర్యరశ్మి తక్కువగా తగలడం, శారీరక వ్యాయామం లేకపోవడం కూడా ఎముకల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. వయస్సు పెరగడం, మహిళల్లో హార్మోన్ల మార్పులు కూడా ఈ సమస్యను పెంచుతాయి.

### ఎలా నివారించాలి?

ఎముకలను బలంగా ఉంచుకోవాలంటే కేవలం కాల్షియం సప్లిమెంట్లు మాత్రమే కాకుండా సమతుల్య ఆహారం తీసుకోవాలి. విటమిన్ ఐ కోసం ప్రతిరోజూ కొంతసేపు ఎండలో ఉండడం మంచిది. అలాగే నడక, తేలికపాటి వ్యాయామం ఎముకలను బలపరుస్తాయి. అధిక ఉప్పు, కాఫీ, ధూమపానం వంటి అలవాట్లను తగ్గించడం కూడా అవసరం. పాలు, ఆకుకూరలు, పప్పులు వంటి పోషకాహారం తీసుకోవడం ఎముకల ఆరోగ్యానికి సహాయపడుతుంది.

### ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరం

ఎముకల ఆరోగ్యానికి సరైన జీవనశైలి చాలా ముఖ్యం. సమయానికి భోజనం చేయడం, తగినంత నిద్రపోవడం, చురుకుగా ఉండటం వంటివి ఎముకలను బలంగా ఉంచుతాయి. దీర్ఘకాలంలో చిన్న చిన్న అలవాట్ల మార్పులే పెద్ద ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తాయి.

# తెలంగాణలో బీజేపీకి ఓటు అడిగే హక్కే లేదు

- ఇది మహిళా రిజర్వేషన్ బిల్లు కాదు... డిలిమిటేషన్ బిల్లు
- మహిళా రిజర్వేషన్ బిల్లు ముసుగులో, డిలిమిటేషన్ ప్రక్రియ ద్వారా 2029 ఎన్నికల్లో బీజేపీ గెలుపు కుట్రలు చేస్తుంది
- ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ శక్తులు బీజేపీకి తలవంచి దక్షిణాది ప్రయోజనాలను తాకట్టు పెట్టాయి
- జనగణన,డిలిమిటేషన్ పేరుతో మహిళల ఆశలను రాజకీయ లాభాల కోసం ఉపయోగించుకోవడం సిగ్గుచేటు
- మహిళలపై కపట ప్రేమ నటిస్తున్న బీజేపీ... మహిళా రిజర్వేషన్‌ను 2024లో ఎందుకు అమలు చేయలేదు?
- రాష్ట్ర గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను ఉపేక్షించబోము
- దేశ సమాఖ్య స్ఫూర్తిని కాపాడేందుకు ప్రతిపక్షాలు ఐక్యంగా పోరాడుతూనే ఉంటాం

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య




**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 19,తరంగాలు** : తెలంగాణలో బీజేపీకి ఓటు అడిగే హక్కే లేదని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యఅన్నారు.హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.పార్లమెంట్‌లో బీజేపీ కూటమి తీసుకొస్తున్న బిల్లులు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ఎంపీలకు ముందస్తు సమాచారం లేకుండా, సరైన చర్చకు అవకాశం ఇవ్వకుండా హడావిడిగా ప్రవేశపెట్టడం రాజ్యాంగాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలు, ముఖ్యంగా ఇండియా కూటమి, ఏకతాటిపైకి వచ్చి బీజేపీ తీరును తిప్పికొడుతున్నాయని తెలిపారు.మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ, 2023లోనే అన్ని పార్టీల సమ్మతితో బిల్లు ఆమోదం పొందిందని గుర్తుచేశారు. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ తక్షణ అమలు చేయాలని డిమాండ్ చేసిందని, కానీ బీజేపీ ప్రభుత్వం 'జనగణన' 'డిలిమిటేషన్' పేర్లతో కాలయాపన చేస్తోందని విమర్శించారు."ఇది నిజంగా మహిళా రిజర్వేషన్ బిల్లు అయితే 2024కే అమలు చేయాలి. కానీ అమలు చేయకుండా వాయిదా వేయడం వెనుక బీజేపీ రాజకీయ ప్రయోజనాలే ఉన్నాయి" అని ఎంపీ స్పష్టం చేశారు.ఇదే సందర్భంగా 2014 నుంచి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వందలాది బిల్లులు ఆమోదం పొందేలా చేసినప్పటికీ, మహిళా రిజర్వేషన్ బిల్లు ఎందుకు అమలు కాలేదో దేశ ప్రజలు ఆలోచించాలని కడియం కావ్య అన్నారు.

"100 బిల్లులు పాస్ చేసిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం... ఈ ఒక్క కీలకమైన బిల్లును అమలు చేయడంలో ఎందుకు వెనుకంజ వేసింది?" అని నిలదీశారు.డిలిమిటేషన్ అంశంపై ఎంపీ డా.కడియం కావ్య తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ముసుగుగా పెట్టుకుని, డిలిమిటేషన్ ప్రక్రియ ద్వారా రాజకీయ లాభాలు పొందాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.దక్షిణాది రాష్ట్రాలపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రస్తావిస్తూ, కుటుంబ నియంత్రణ పాటించి అభివృద్ధికి తోడ్పడిన సౌత్ రాష్ట్రాలను శిక్షించేలా డిలిమిటేషన్ చేయడం సరికాదన్నారు. దేశ జీడీపీలో గణనీయమైన వాటా ఇస్తున్న దక్షిణాదిని కేంద్రం చిన్నచూపు చూస్తోందని విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని రాజకీయ శక్తులు బీజేపీకి లొంగిపోతూ, దక్షిణాది ప్రయోజనాలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నాయని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.ఈ నేపథ్యంలో పార్టీలు అతీతంగా అన్ని దక్షిణాది రాష్ట్రాలు, ప్రజాస్వామ్యాన్ని విశ్వసించే శక్తులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. "డిలిమిటేషన్ పేరిట జరుగుతున్న కుట్రలను అడ్డుకోవాలి... రాజ్యాంగాన్ని, సమాఖ్య స్ఫూర్తిని కాపాడుకోవాలి" అని కడియం కావ్య స్పష్టం చేశారు.మహిళా సాధికారత విషయంలో కాంగ్రెస్ పార్టీ చరిత్రే సాక్ష్యమని పేర్కొంటూ, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి రాజకీయాల్లోకి తీసుకువచ్చారని, తరువాత పి.వి. నరసింహారావు కాలంలో వాటిని మరింత బలోపేతం చేశారని వివరించారు. ఇక పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన తెలంగాణపై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలపై స్పీకర్‌ను కలిసి రికార్డుల నుంచి తొలగించాలని కోరినట్లు తెలిపారు..కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఈ విషయంపై స్పందించకపోవడం దురదృష్టకరమని, తెలంగాణకు రావాల్సిన నిధులు, హక్కులపై బీజేపీ నాయకులు మౌనం ఎందుకు పాటిస్తున్నారని ప్రశ్నించారు "బీజేపీ చేస్తున్న దుష్ప్రచారాలను ప్రజలు నమ్మకూడదు. మహిళా రిజర్వేషన్ పేరుతో రాజకీయ లాభాలు పొందాలనే కుట్రను గుర్తించాలి. తెలంగాణ గౌరవాన్ని కాపాడటంలో ఎలాంటి రాజీ ఉండదు" అని కడియం కావ్య స్పష్టం చేశారు.ఈ మీడియా సమావేశంలో శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, డీసీసీ అధ్యక్షుడు, కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..

రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే శరీరంలో నిజంగా ఏం జరుగుతుందో ఎప్పుడైనా ఆలోచించారా? చాలా మంది ఇది కేవలం ఆకలి తగ్గడానికే సహాయపడుతుందని భావిస్తారు. కానీ శరీరంలో జరిగే మార్పులు అంతకంటే చాలా పెద్దవిగా ఉంటాయి. నిద్రకు ముందు పొట్టకు సరైన విశ్రాంతి ఇచ్చినప్పుడు, శరీరం జీర్ణక్రియపై కాకుండా రిపేర్ (పునరుద్ధరణ) పనులపై దృష్టి పెడుతుంది. దీని వల్ల గట్ (జీర్ణ వ్యవస్థ) రిథమ్ నుంచి నిద్ర ప్యాటర్న్స్ వరకు అనేక మార్పులు జరుగుతాయి. రాత్రిపూట త్వరగా తినడం వల్ల శరీరంలో జరిగే మార్పుల గురించి వైద్యులు వివరిస్తున్నారు. మొదటగా జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల జీర్ణవ్యవస్థ విశ్రాంతి తీసుకోవాల్సిన సమయంలో కూడా పని చేస్తూనే ఉంటుంది. బ్రిటిష్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం, రాత్రి భోజనం ఆలస్యంగా చేయడం వల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది, ఆమ్లత్వం (ఆసిడిటీ) పెరుగుతుంది.

### సులభంగా బరువు తగ్గవచ్చు..

అయితే త్వరగాఆ భోజనం చేస్తే గట్ ఒక నియమిత రిథమ్‌కి అలవాటు పడుతుంది. దీంతో ఉబ్బరం, జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అలాగే నిద్ర నాణ్యత సహజంగా మెరుగవుతుంది. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల శరీరం యాక్టివ్‌గా పనిచేయాల్సి వస్తుంది. హార్ట్ రేట్, శరీర ఉష్ణోగ్రత పెరుగుతాయి. దీంతో నిద్రపోవడం కష్టమవుతుంది. జర్నల్ ఆఫ్ క్లినికల్ స్లీప్ మెడిసిన్



ప్రకారం, నిద్రకు ముందు భోజనానికి కనీసం 2-3 గంటలు వ్యవధి ఉండాలి. దీని వల్ల రాత్రి మధ్యలో లేవడం తగ్గుతుంది. మూడు నెలల్లో ఇది సహజ నిద్ర చక్రాన్ని బలోపేతం చేస్తుంది.అదే విధంగా ఆకలి హార్మోన్లు సమతుల్యం అవుతాయి. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల గ్రెలిన్, లెప్టిన్ అనే ఆకలి నియంత్రణ హార్మోన్లు అసమతుల్యం అవుతాయి. హార్వర్డ్ మెడికల్ స్కూల్ అధ్యయనం ప్రకారం, రాత్రి ఆలస్యంగా తినడం వల్ల మరుసటి రోజు ఎక్కువ ఆకలి వేస్తుంది. అయితే రాత్రిపూట త్వరగా తింటే హార్మోన్లు మళ్లీ సహజ స్థితికి వస్తాయి, అనవసరంగా తినాలనిపించడం తగ్గుతుంది. అంతేకాకుండా బరువు, మెటబాలిజం మెరుగవుతాయి. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల అదనపు కాలరీలు శరీరంలో చేరుతాయి.

### డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు..

రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగుపడతాయి, శరీరం నిల్వ ఉన్న ఎనర్జీని సరిగ్గా వినియోగించుకోవడం మొదలుపెడుతుంది. కొందరికి ప్రత్యేకంగా డైట్ చేయకపోయినా క్రమంగా బరువు తగ్గడం కనిపిస్తుంది. అలాగే గట్ మైక్రోబయోమ్ (మంచి బ్యాక్టీరియా) మెరుగవుతుంది. రాత్రి ఆలస్యంగా తింటే గట్‌లోని మంచి బ్యాక్టీరియా సమతుల్యాన్ని దెబ్బతీస్తుంది.

రాత్రి విరామం ఇవ్వడం వల్ల ఈ బ్యాక్టీరియా పునరుద్ధరణకు సమయం దొరుకుతుంది. దీంతో జీర్ణక్రియ మెరుగవడం, ఇన్‌ఫ్లమేషన్ (వాపు) తగ్గడం, ఇమ్యూనిటీ బలపడడం జరుగుతుంది. మల విసర్జన క్రమబద్ధంగా మారుతుంది. వీటితో పాటు ఆసిడ్ రిఫ్లక్స్ తగ్గుతుంది. రాత్రి తిన్న వెంటనే పడుకోవడం వల్ల గుండెల్లో మంట (ఆసిడ్ రిఫ్లక్స్) ఎక్కువగా ఉంటుంది. అయితే త్వరగా భోజనం చేస్తే జీర్ణవ్యవస్థపై ఒత్తిడి తగ్గి ఈ సమస్యలు క్రమంగా తగ్గుతాయి. అయితే రాత్రి భోజనం త్వరగా చేయడం వల్ల లాభాలు చాలా త్వరగా ప్రారంభమై క్రమంగా పెరుగుతాయి. చిన్న అలవాటు మార్పు కూడా శరీర ఆరోగ్యంపై పెద్ద ప్రభావం చూపగలదని నిపుణులు తెలియజేస్తున్నారు.

జాతీయ దిన పత్రిక
# తరంగాలు
THARANGALU DAILY NEWS
సోమవారం, 20 ఏప్రిల్, 2026



## అగార్కర్ పదవీకాలం పొడిగింపు!




ముంబై: భారత క్రికెట్ జట్టుకు చీఫ్ సెలక్టర్‌గా వ్యవహరిస్తున్న అజిత్ అగార్కర్.. తన పదవిలో మరో ఏడాదిపాటు కొనసాగనున్నాడు. 2023 జులై నుంచి సీనియర్ మెన్స్ సెలక్షన్ కమిటీకి చైర్మన్‌గా ఉన్న అతడి పదవీకాలాన్ని 2027 దాకా పొడిగించనున్నట్టు సమాచారం. వచ్చే ఏడాది జరుగబోయే వన్డే ప్రపంచకప్ నేపథ్యంలో బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తున్నది. అగార్కర్ హయాంలో భారత జట్టు నాలుగుసార్లు ఐసీసీ ట్రోఫీల ఫైనల్స్‌కు చేరి మూడు కప్పు (2024, 2025, 2026)లను సొంతం చేసుకుంది.

## ఆయుష్ సైతం..!



చెన్నై: ఈ సీజన్‌లో ఐదుసార్లు చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌కు ఏదీ కలిసిరావడం లేదు. ఆ జట్టులో గాయాలతో మ్యాచ్‌లకు దూరమైన ఆటగాళ్ల జాబితా నానాటికీ పెరుగుతున్నది. ఇప్పటికే ఖలీల్, ఎల్లీస్, స్పెన్సర్ జాన్సన్ వంటి ఆటగాళ్లు గాయం కారణంగా సీజన్ మొత్తానికి దూరమవగా అదే సమస్యతో ఇబ్బందిపడుతూ స్టార్ బ్యాటర్ బ్రెవిస్ ఇటీవలే కోలుకున్నా ధోనీ ఇంకా ఫిట్‌నెస్ సాధించలేదు. ఇక తాజాగా సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌లో యువ బ్యాటర్ ఆయుష్ మాత్రె సైతం గాయంతో సీజన్‌లో పలుమ్యాచ్‌లకు దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. హైదరాబాద్‌తో మ్యాచ్ లో మంచి టచ్‌లో ఉన్న మాత్రె.. తొడ కండరాల గాయంతో ఇబ్బందిపడి ఔటయ్యాడు. మాత్రె గాయాన్ని ఆ జట్టు బ్యాటింగ్ కోచ్ మైక్ హస్సీ కూడా ధృవీకరించి అతడు పలు మ్యాచ్‌లకు దూరమవుతాడని చెప్పకనే చెప్పాడు.

## సఫారీలదే రెండో టీ20



డర్బన్: మరో రెండు నెలల్లో మొదలుకానున్న మహిళల టీ20 ప్రపంచకప్‌నకు సన్నాహకంగా దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్‌కు వరుసగా రెండో పరాభవం ఎదురైంది. ఓటమితో సిరీస్‌ను ప్రారంభించిన ఉమెన్ ఇన్ బ్లూ.. ఆదివారం డర్బన్‌లో జరిగిన రెండో మ్యాచ్‌లోనూ విఫలమైంది. మ్యాచ్‌లో ప్రత్యర్థి ఆహ్వానం మేరకు ఫస్ట్ బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియా.. నిర్ణీత ఓవర్లకు 147 రన్స్‌కే ఆలౌట్ అయింది. షెఫాలీ వర్మ (57), అనుష్క శర్మ (28) మినహా మిగిలిన బ్యాటర్లు తేలిపోయారు. సఫారీ బౌలర్లలో ట్రైయాన్ (3/22), సెకుకునె (3/31) భారత్‌ను కట్టడిచేశారు. స్వల్ప ఛేదనను సౌతాఫ్రికా అమ్మాయిలు 17.1 ఓవర్లలోనే దంచేశారు. కెప్టెన్ లారా వోల్వార్ట్ (54), సునె లుస్ (57) అర్ధ శతకాలతో తొలి వికెట్‌కు 106 రన్స్ జోడించారు. ఇరుజట్ల మధ్య మూడో టీ20 ఈనెల 22న జోహన్నెస్‌బెర్గ్‌లో జరుగుతుంది.

## టీ20ల్లో సంచలనం.. వైభవ్ వికెట్‌తో చరిత్ర సృష్టించిన మిస్టరీ స్పిన్నర్..!



పొట్టి క్రికెట్‌లో భారత ఆటగాడు వరుణ్ చక్రవర్తి  సంచలనం సృష్టించాడు. మిస్టరీ స్పిన్నర్‌గా పేరొందిన వరుణ్ రెండొందల వికెట్ల క్లబ్‌లో చేరాడు. రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ని ఔట్ చేయడం ద్వారా వరుణ్ ఈ ఫీట్ సాధించాడు. పొట్టి ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 200ల వికెట్లు తీసిన భారత స్పిన్నర్‌గా అవతరించాడు. మొత్తంగా.. ఐదో బౌలర్‌గా ఘనత సొంతం చేసుకున్నాడీ లెగ్ స్పిన్నర్. ఐపీఎల్ సంచలనంగా భారత జట్టులోకి వచ్చిన వరుణ్ చక్రవర్తి టీ20ల్లో రెండొందల వికెట్లు తీశాడు. పంతొమ్మిదో సీజన్ ఐపీఎల్‌తో మళ్లీ ఫామ్ అందుకున్న ఈ లెగ్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్(ఖబశ్రీనవవజూ ్ఘఝఖజ) రికార్డును బ్రేక్ చేశాడు. చైనామన్ బౌలర్ కుల్దీప్ 160 ఇన్నింగ్స్‌ల్లో 200 వికెట్లు తీయగా వరుణ్ కేవలం 155 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ క్లబ్‌లో చేరాడు.

# లక్నోపై పంజాబ్ భారీ విజయం..!

### చితక్కొట్టిన ప్రియాన్ష్, కూపర్..


ఐపీఎల్ 19లో పంజాబ్ కింగ్స్ జైత్రయాత్ర కొనసాగుతోంది. ఎదురైన ప్రత్యర్థినల్లా మట్టికరిపిస్తున్న శ్రేయస్ అయ్యర్ సేన ఈసారి లక్నో సూపర్ జెయింట్స్‌కు తమ పంచ్‌ను రుచిచూపింది. ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య(93), కూపర్ కొన్నొల్లీ(87)ల విధ్వంసకాండతో 254 రన్స్ కొట్టిన పంజాబ్ ఆపై లక్నోను వణికించింది. ఆరంభం నుంచి తడబడిన లక్నో మర్క్‌రమ్(42) పోరాటంతో రన్స్‌కు పరిమితమైంది. పంజాబ్ ఖాతాలో ఐదో విజయం చేరగా.. పంత్ బృందానికి నాలుగో ఓటమి ఎదురైంది.

ముల్లన్‌పూర్‌లో పంజాబ్ కింగ్స్ పంజాకు లక్నో సూపర్ జెయింట్స్ విలవిలలాడింది. ఆదివారం డబుల్ హెడర్ రెండో మ్యాచ్‌లో పంజాబ్ దెబ్బకు లక్నో బదులివ్వలేకపోయింది. బౌలర్ల వైఫల్యంతో భారీ స్కోర్ సమర్పించుకున్న లక్నో.. 255 పరుగుల ఛేదనలో ఏ కోశాన లక్ష్యం దిశగా సాగలేదు. ఓపెనర్‌గా వచ్చిన ఆయుశ్ బదొని(35) ఔట్ చేసి లక్నోను ఒత్తిడిలో పడేశాడు.

విధ్వంసక హిట్టరైన మిచెల్ మార్ష్(40), రిషభ్ పంత్(43)లు రాణించినా పెద్ద ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. హిట్టర్ పూరన్(9) విఫలమవ్వగా.. ఎడెన్ మర్క్‌రమ్(42), ముకుల్ చౌదరీ(21 నాటౌట్)లు పోరాడారు. కానీ, రన్‌రేటు అంతకంతకూ పెరిగిపోవడంతో వీరేమీ చేయలేకపోయాడు. లక్నో రెండొందలకే పరిమితవ్వగా పంజాబ్ 54 పరుగుల తేడాతో గెలుపొంది అగ్రస్థానాన్ని పదిలం చేసుకుంది.

### దంచికొట్టిన కుర్రాళ్లు..

ఐపీఎల్‌లో రికార్డుల మోతకు తెరదీసింది పంజాబ్ కింగ్స్. టోర్నీలో అజేయంగా దూసుకెళ్తున్న ఆ జట్టు ముల్లన్‌పూర్‌లో







భారీ స్కోర్‌తో లక్నో సూపర్ జెయింట్స్‌ను భయపెట్టింది. టాస్ ఓడినా పంజాబ్‌కు శుభారంభం దక్కకున్ను.. కుర్రాళ్లు శివాలెత్తిపోయారు. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్(0)ను తొలి ఓవర్లోనే ఔటైనా.. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లకు ప్రియాన్ష్ ఆర్య(93) చుక్కలు చూపించాడు. కూపర్ కొన్నొల్లీ(87) తో కలిసి విధ్వంసకాండ రచించిన ఈ కుర్రాడు మెరుపు అర్ధ శతకంతో రెచ్చిపోయాడు.

బౌలర్ మారినా బంతి గమ్యం స్టాండ్స్‌లోకి లేదా బౌండరీ గీత దాటించడమే లక్ష్యంగా వీరిద్దరూ చెలరేగారు. ఇద్దరూ పోటాపోటీగా బౌండరీలు బాదేయగా పంజాబ్ స్కోర్ రాకెట్ వేగంతో పరుగులు తీసింది. శతకాల దిశగా దూసుకెళ్లిన ఈ జోడీని ప్రిన్స్ యాదవ్(2-25) విడదీసి లకో?్నకు ఊరటనిచ్చాడు. ఆ వెంటనే ప్రియాన్ష్‌ను సిద్దార్థ్(2-35) ఔట్ చేయగా.. ఫామ్‌లో ఉన్న కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(5) నిరాశపరిచాడు. అనంతరం నేహల్ వధేరా(13), మార్కస్ స్టోయినిస్(29), శశాంక్ సింగ్(17)లు స్కోర్ బోర్డును ఉరికించారు. ఆఖరి ఓవర్లో చివరి బంతికి స్టోయినిస్ రనౌటవ్వగా పంజాబ్ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 254 పరుగులు చేసింది.

# కోల్‌ఖాతా తెరిచె.. నైట్‌రైడర్స్‌కు తొలి విజయం

### వరుణ్, నరైన్ స్పిన్ మాయ

### మెరిసిన రింకూ

కోల్‌కతా: ఈ సీజన్‌లో ఆడిన ఏడు మ్యాచ్‌ల్లో ఐదు పరాభవాల (ఒక మ్యాచ్‌లో ఫలితం తేలలేదు) తర్వాత కోల్‌కతా నైట్‌రైడర్స్ ఎట్టకేలకు గెలుపు బోణీ కొట్టింది. అన్ని విభాగాల్లో విఫలమవుతూ ఇంటాబయటా తీవ్ర విమర్శల పాలవుతున్న కేకేఆర్.. ఆదివారం ఉత్కంఠ పోరులో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించి ఆ జట్టు జోరుకు అడ్డుకట్ట వేసింది. ఇరుజట్ల మధ్య ఈడెన్ గార్డెన్స్‌లో చివరి ఓవర్ దాకా నువ్వానేనా అన్నట్టుగా సాగిన పోరులో రాజస్థాన్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించి విజయాల ఖాతా తెరిచింది.

బంతితో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' వరుణ్ చక్రవర్తి (3/14), సునీల్ నరైన్ (2/26) ప్రత్యర్థిని 155/9కే కట్టడి చేయగా బ్యాట్‌తో వైస్ కెప్టెన్ రింకూ సింగ్ (34 బంతుల్లో 53 నాటౌట్, 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఒత్తిడిలోనూ అద్భుత ఇన్నింగ్స్‌తో మరో రెండు బంతులుండగానే ఆ జట్టును విజయతీరాలకు చేర్చాడు. మొదట వైభవ్ సూర్యవంశీ (28 బంతుల్లో 46, 6 ఫోర్లు, 2 సిక్స్‌లు), యశస్వీ జైస్వాల్ (29 బంతుల్లో 39, 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) మినహా మిగిలినవారు విఫలమవడంతో రాజస్థాన్ సరిగ్గా 20 ఓవర్లకు 155 పరుగులు మాత్రమే చేయగల్గింది. రాయల్స్‌కు ఇది వరుసగా రెండో ఓటమి.

### స్పిన్నర్ల కట్టడి

71/0.. వైభవ్, యశస్వీ మెరుపులతో ఫస్ట్ బ్యాటింగ్‌కు వచ్చిన రాయల్స్ 7 ఓవర్లకు చేసిన స్కోరది. భారీ మెరుపులేమీ లేకపోయినా ఓపెనర్లిద్దరూ గట్టి పునాధి వేయడంతో రాజస్థాన్ భారీ స్కోరుపై కన్నేసినట్టే అనిపించింది. కానీ వరుణ్ రాకతో కథ మారిపోయింది. 9వ ఓవర్లో అతడు.. వైభవ్‌ను ఔట్ చేసి కేకేఆర్‌కు తొలి బ్రేక్ ఇచ్చాడు. అతడి టీ20 కెరీర్‌లో ఇది





200వ వికెట్ కావడం గమనార్హం. తన మరుసటి ఓవర్లో అతడు.. ఫామ్‌లో ఉన్న జురెల్ (5)నూ బోల్తా కొట్టించాడు. ఆ వెంటనే నరైన్.. జైస్వాల్‌ను పెవిలియన్‌కు పంపడంతో రాయల్స్ స్కోరువేగం నెమ్మదించింది. కెప్టెన్ పరాగ్ (12) మరోసారి విఫలమవగా నరైన్ తన ఆఖరి ఓవర్లో ఫెరీరా (7)నూ ఔట్ చేసి రాయల్స్‌ను కోలుకోనీయకుండా చేశాడు. 19వ ఓవర్లో కార్తీక్.. ఐదు బంతుల వ్యవధిలో జడేజా (9), హెట్‌మెయర్ (15), బిష్ణోయ్‌ను ఔట్ చేశాడు.

### నిలిచిన రింకూ

ప్రత్యర్థిని తక్కువ స్కోరుకు నిలువరించిన కేకేఆర్‌కు ఛేదన అంత తేలిక కాదని ఆరంభంలోనే తెలిసొచ్చింది. 5 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన కోల్‌కతా ఇన్నింగ్స్ కూడా పడుతూ లేస్తూ సాగింది. ఖాతా తెరవకుండానే సీఫర్ట్, రహానే పెవిలియన్ చేరగా రఘువంశీ (10), నాలుగు బౌండరీలు, ఓ సిక్స్‌తో దూకుడగా ఆడిన గ్రీన్ (27), రోమన్ పావెల్ (23) కూడా నిరాశపరచడంతో ఆ జట్టు ఒకదశలో 85/6తో ఓటమిదిశగా సాగింది. కానీ రింకూ మాత్రం పట్టు వదల్లేదు. అనుకుల్ రాయ్ (16 బంతుల్లో 29 నాటౌట్, 1 ఫోర్, 2 సిక్స్‌లు) అతడికి మంచి సహకారం అందించాడు. 4 ఓవర్లలో ఆ జట్టు విజయానికి 40 పరుగులు అవసరమవగా ఆర్చర్ బౌలింగ్‌లో రెండు ఫోర్లతో రింకూ గేర్ మార్చాడు. అనుకుల్ సైతం బ్యాట్ ఝుళిపించి 4, 6 బాది ఒత్తిడిని తగ్గించాడు.

# ఆ విషయంలో కఠినంగా ఉంటున్నా..

దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవడం, స్టార్‌డమ్ ఉండగానే నాలుగు డబ్బులు వెనకేసుకొని సెటిల్ అయిపోవడం హీరోయిన్లకు పరిపాటే. కానీ మృణాళ్‌ఠాకూర్ మాత్రం అందుకు భిన్నంగా ఆలోచిస్తున్నది. స్టార్ హీరో సినిమా అయినా సరే.. పారితోషికం భారీగా ముట్టజెబుతామన్నా సరే.. పాత్ర నచ్చకపోతే 'నో' చెప్పేస్తానని నిర్మొహమాటంగా చెప్పేసింది మృణాళ్‌ఠాకూర్. 'నటికి సంతృప్తి అవసరం. 'సీతారామం'లో సీతామహాలక్ష్మి పాత్ర, 'హాయ్ నాన్న'లో యష్ణ పాత్ర నా కెరీర్‌కి ఓ గౌరవాన్ని కట్టబెట్టాయి.

ఏమాత్రం ప్రాధాన్యత లేని కమర్షియల్ రోల్స్ చేసి ఆ గౌరవాన్ని పోగొట్టుకోలేను. అందుకే కథలు వినే విషయంలో కాస్తంత కఠినంగానే ఉంటున్నా. డబ్బుకోసమో, లేక పెద్ద సంస్థ అనో కళ్లు మూసుకొని సంతకం చేయట్లేదు. కథలో లోతు, పాత్రలో బలం ఉందనిపిస్తేనే 'ఓకే' చెబుతున్నా.



రీసెంట్‌గా వచ్చిన 'డెకాయిట్' సినిమాలోని పాత్రను కూడా ప్రాధాన్యతను బట్టే 'ఎస్' చెప్పాను. అనుకున్నట్టే ఆ పాత్రకు మంచి స్పందన వస్తున్నది' అంటూ ఆనందం వ్యక్తం చేసింది మృణాళ్‌ఠాకూర్.